జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 26, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే నేతల సమావేశం. సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





# 'రెడ్డిగారు' రంగంలోకి దిగిపోయారు పుష్పా!

- అల్లు అర్జున్ వివాదానికి ఇక శుభం కార్డు?
- రంగంలో దిగిన బడా నిర్మాత దిల్‌రాజు
- నేడు సీఎం రేవంత్‌రెడ్డితో సినీ పెద్దల ముచ్చట్లు
- రేవంత్‌కు బన్నీతో క్షమాపణ చెప్పించే యత్నం?
- దానితో సంధ్య థియేటర్ వివాదానికి శుభం కార్డు?
- నాగార్జున వివాదంపైనా చర్చ?
- సంక్రాంతి సినిమాలపైనే సినీ పెద్దల ఆందోళన?
- సంక్రాంతి బరిలో బాలకృష్ణ, చరణ్‌తేజ, వెంకటేష్ సినిమాలు
- డాకు మహరాజ్, గేమ్‌ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం రిలీజ్
- వాటికి నిర్మాతలు దిల్‌రాజు, నాగవంశీ
- అందులో సంక్రాంతికి వస్తున్నాం, గేమ్‌ఛేంజర్ సినిమాలు దిల్‌రాజువే
- బన్నీ వల్ల తమ సినిమాలు ఆరిపోతాయని బడా నిర్మాతల బెంగ
- పుష్ప ఘటనతో బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండదన్న రేవంత్, కోమటిరెడ్డి
- దానితో బడా నిర్మాతల్లో కలెక్షన్ల లబ్ 'డబ్బు'
- అవి ఉంటేనే పెద్ద హీరో సినిమాలకు కలెక్షన్స్
- అందుకే ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజును రంగంలోకి దింపిన పెద్దలు?
- ఆసుపత్రికి వెళ్లి చిన్నారికి 2 కోట్లు ప్రకటించిన పుష్ప టీమ్
- ఆ చెక్కును దిల్‌రాజుకే అందించిన అరవింద్
- టాలీవుడ్‌లో ఫలించనున్న లాబీయింగ్ 'పుష్ప'ం

**"సంధ్య థియేటర్‌లో పుష్ప సినిమా షో రోజు జరిగిన దుర్ఘటన వివాదం కార్చిచ్చుగా మారి.. విమర్శలు-ప్రతి విమర్శలతో, తెలుగు సినీ పరిశ్రమకు వేడిపుట్టిస్తున్న సమయంలో సినీపెద్ద వెంకట రమణారెడ్డిగారు రంగంలోకి దిగేశారు. నేడు ఆయన నాయకత్వంలో, సినీ పెద్దలంతా సీఎం రేవంత్‌రెడ్డితో ముచ్చటించనున్నారు. అంటే వెంకట రమణారెడ్డిగారు రంగంలోకి దిగారంటే.. ఇప్పటివరకూ వివాదలతో వికసించని పుష్ప ఇకపై విరబూయటం ఖాయమేనన్నమాట. ఇంతకూ వెంకట రమణారెడ్డిగారు ఎవరో తెలుసా? అదేనండీ.. టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు అన్నమాట! తెలుసుగా సారు పలుకుబడి.. తెలుగురాష్ట్రాల్లో ఆయనకున్న సినిమా థియేటర్లు.. అవీనూ!? మరి అంతలావు పెద్దమనిషి రంగంలోకి దిగిన తర్వాత ఇక పుష్ప.. కాయా?పండా? అని అడిగితే, అంతకుమించిన స్వాతిముత్యం ఎవరూ ఉండరు. అందుకే సహజంగా.. ఇప్పుడు అందరి చూపూ, రేవంత్‌రెడ్డి-వెంకట రమణారెడ్డి భేటీ వైపే!"**



( మార్తి సుబ్రహ్మణ్యం)

అనుకున్నదే అవుతోంది. సినిమా-సర్కారు మధ్య 'అల్లు'కుంటున్న వివాదం క్రమంగా చల్లార్చే యత్నాలు మొదలయ్యాయి. అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా షో తర్వాత జరిగిన పరిణామాలతో, సర్కారు-సినిమా పరిశ్రమ మధ్య పెరిగిన అగాధాన్ని పూడ్చి.. సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు సినీ పెద్దలు రంగంలోకి దిగేశారు.

అందులో భాగంగా నేడు సీఎం రేవంత్‌రెడ్డితో, తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు (వెంకటరమణారెడ్డి) పరిశ్రమ ప్రముఖులతో కలసి భేటీ కానున్నారు. ఈ భేటీలో అల్లు అర్జున్ వివాదం ప్రధానాంశం కానుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పనిలోపనిగా అక్కినేని నాగార్జునతో వైరం అంశం కూడా పరిష్కరించాల్సిన అజెండాలో ఉంటుందన్నది బహిరంగ రహస్యమే.

ప్రధానంగా..ఇకపై కొత్త సినిమా విడుదలకు బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండవని సీఎం రేవంత్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుండబద్దలు కొట్టిన వైనం, సినీ పెద్దల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. ఎందుకంటే పెద్ద హీరోల సినిమా విడుదల రోజు.. ప్రభుత్వం ఇచ్చే ఆ రెండు వెసులుబాటే, నిర్మాతలకు కోట్ల రూపాయల కలెక్షన్లు కురిపిస్తాయన్నది బహిరంగ రహస్యమే. అందుకే నిర్మాతలు పాలకుల చుట్టూ తిరిగి, ఆ వెసులుబాటు తెచ్చుకుంటారు. ఆ వెసులుబాటు లేకపోతే నిర్మాతలకు ఆశించినంత లాభం రాదు.

ఇప్పటివరకూ దాని విషయంలో నిర్మాతలకు సర్కారుతో ఎలాంటి వివాదం లేదు. గత బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు, పెద్ద సినిమాలకు ఆ వెసులుబాటు కల్పిస్తూనే ఉన్నాయి. కానీ పుష్ప సినిమా తర్వాత.. సీఎం రేవంత్‌రెడ్డి.. హీరో అర్జున్ వ్యవహారశైలిని వ్యక్తిగత ప్రతిష్ఠగా తీసుకోవడంతో, బడా నిర్మాతల పరిస్థితి అయోమయంలో పడింది. దాని ప్రభావం మొత్తం సినీ పరిశ్రమలోని బడా నిర్మాతలందరిపైనా పడుతోంది. దానికి అల్లు అర్జున్ మాత్రమే కారకుడన్న అసంతృప్తితో ఉన్న బడా నిర్మాతలు.. అగ్ర నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఉన్న దిల్ రాజుతో భేటీ అయ్యారు. ముందు పరిశ్రమపై ఆగ్రహంతో ఉన్న సీఎం రేవంత్‌ను చల్లబరచాలని, తర్వాత పెద్ద హీరో సినిమాలకు నిలిపివేస్తామన్న వెసులుబాటును పునరుద్ధరించాలని, దిల్‌రాజుతో సమాలోచనలు జరిపినట్లు తెలుస్తోంది.

ప్రధానంగా సంక్రాంతికి విడుదలయ్యే మూడు పెద్ద హీరోల సినిమాల కలెక్షన్లు ప్రభుత్వనిర్ణయంపై ఆధారపడటం, ఆ సినిమా నిర్మాతలకు ఇబ్బందికరంగా పరిణమించింది. అందులో వెంకటేష్ హీరోగా నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం', రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'గేమ్ ఛేంజర్' సినిమాలకు దిల్‌రాజునే నిర్మాత కావడం గమనార్హం.

ఇక నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన డాకు మహరాజ్ సినిమాకు నాగవంశీ. అయితే ఈ సినిమాకు నైజాంలో డిస్ట్రిబ్యూటర్ కూడా దిల్‌రాజునే కావడం విశేషం. అంటే ఒకరకంగా ఈ మూడు పెద్ద సినిమాలన్నీ దిల్‌రాజు వేనన్నమాట. సో.. ఇప్పుడు తన సినిమాలకు బెనిఫిట్ షో, టికెట్ల ధర పెంపు వెసులుబాటు తెచ్చుకోవలసిన అవసరం అటు దిల్‌రాజుపైనా ఉంది. లేకపోతే ఆయన కూడా ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం లేకపోలేదు.

దానితో రంగంలోకి దిగిన దిల్‌రాజు తొలి అడుగు.. థియేటర్ తొక్కిసలాటలో మృతి చెందిన మహిళ కుమారుడు చికిత్స పొందుతున్న, కిమ్స్ ఆసుపత్రివైపు పడ్డాయి. వివాదానికి కేంద్రబిందువైన అల్లు అర్జున్‌ను మినహాయించి, ఆయన తండ్రి అల్లు అరవింద్ తో కలసి దిల్‌రాజు ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని చూశారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి వాకబు చేసిన అనంతరం.. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, పుష్ప టీమ్ పక్షాన రెండు కోట్ల రూపాయల చెక్కును, దిల్‌రాజుకు అందిస్తున్నట్లు అల్లు అరవింద్ ప్రకటించారు.

మిగతా.. 2లో

## ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్ దిశగా పాఠశాల విద్యలో సంస్కరణలు

- విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 16,437 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు
- పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- జనవరి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- సర్కారు స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ చర్యలు

2లో







# మోదీజీ.. ఆంధ్రాను ఆదుకోండి!

- ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను వివరించిన సిఎం
- పోలవరం, అమరావతికి సాయంపై ధన్యవాదాలు
- ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేక సాయం అందించి ఆదుకోవాలని ప్రధానికి విన్నపం
- స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ప్రధానికి అందజేత
- జనవరిలో ప్రధాని రాష్ట్ర పర్యటనపై చర్చ

న్యూఢిల్లీ, మహానాడు:

సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నివాసంలో జరిగిన ఎన్డీఏ పక్షాల సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ఎన్డీఏ మీటింగ్ అనంతరం కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమార స్వామిని సిఎం చంద్రబాబు కలిశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసే విషయంపై కేంద్ర మంత్రితో చర్చించారు. అనంతరం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ తో చంద్రబాబు

మిగతా.. 2లో




## ఆయనో రుషి.. అలుపెరుగని కృషి!

ఒకపక్క విపక్షం సూపర్ 6 హామీలు అమలుచేయడం లేదని ఆరోపణలు. మరోపక్క స్వపక్షం అరాచక వైసీపీ నాయకులపై, అధికారులపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహాలు. ఎవరి అసంతృప్తిలో వారుంటే... నిశ్శబ్దంగా ఆయన పని ఆయన చేసుకుంటూ వెళ్తున్నారు దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు!

2014-19లోఅప్పటికి దేశంలోనే 13,000 కోట్లతో అతిపెద్ద FDI అయిన కియా ఫ్యాక్టరీ... ఉద్యోగ, ఉపాధి రంగాలలో గేమ్ ఛేంజర్ అయ్యింది. ఇప్పుడు ప్రభుత్వం

మిగతా.. 2లో



## 'సత్తిబాబు'కు సాగిలపడ్డ సచివుడు?

- విశాఖ ఎయిర్‌పోర్టులో ఇదో వి'చిత్రం'
- దానిని చూసి విస్తుపోయిన విశాఖ ఎమ్మెల్యేలు
- ఆయన నా గురువని సమర్థించుకున్న సచివుడు
- తమ స్నేహం రాజకీయాలకు అతీతమైనది సెలవిచ్చిన సచివుడు?
- ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ఇదో 'కుల'బంధం

(సుబ్బు)

బొత్స సత్యనారాయణ.. ఇప్పుడు చట్టసభలో కూటమి సర్కారుకు వ్యతిరేకంగా గళం విప్పుతున్న ఏకైక నాయకుడు ఆయనే. అసెంబ్లీలో వైసీపీ ఫ్లోర్‌లీడర్‌గా ఉన్న జగన్.. అసెంబ్లీని

మిగతా.. 2లో



బీజేపీ అంటే సుపరిపాలన

3లో




బంగ్లాదేశ్‌కు త్రిపుర కరెంట్ కట్?

3లో



జనవరి 8న ఏపీకి ప్రధాని రాక

4లో



రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం దారుణం

7లో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 26, డిసెంబర్ 2024

# కెన్ - బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోదీ శంకుస్థాపన




ఖజురహో: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకుని కెన్ - బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ రెండు నదుల అనుసంధానం ద్వారా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. సాగునీటితో పాటు తాగునీటి సమస్య కూడా తీరనుంది. మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో జరిగిన కార్యక్రమంలో శంకుస్థాపన చేశారు. రెండు నదుల నీటిని ప్రధాని ప్రాజెక్టు నమూనాలో పోశారు. అనంతరం రిమోట్ బటన్ సాయంతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

# ఆయనో రుషి.. అలుపెరుగని కృషి!

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పడిన 7 నెలలలోనే కియాకి 7 రెట్లు పెద్దదైన దేశీయ అతిపెద్ద పెట్టుబడి సాధించారు నారా చంద్రబాబు నాయుడు. పెట్రోకెమికల్ రిఫైనరీకి సంబంధించి ఎన్ని అనుబంధ పరిశ్రమలు వస్తాయో.. ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా కూడా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎన్ని వేల కుటుంబాలు ఉపాధి పొందుతారో ఆలోచిస్తే. ఆయన పడే కష్టం అర్థమౌతుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఇది ట్రైలర్ మాత్రమే అంటూ...స్టీల్ ప్లాంట్, బయోమాస్ ప్లాంట్లు, గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ వెహికల్ ప్లాంట్లు, సెమికండక్టర్ పరిశ్రమలు, ఐటీ & క్లౌడ్ డేటా సెంటర్లు... 20 లక్షల ఉద్యోగాల కల్పన అనే హామీ.. ఆచరణ సాధ్యం కాదని నిరూపించే దిశగా అడుగులు వేస్తున్నారు.

ఆయన కష్టానికి ఫలితం దక్కాలని ఆంధ్రులు అందరూ ఆ ఫలాలు అనుభవిం చాలని.. నాయుడు అనే నమ్మకం నడిపిస్తోంది ముందుకు!

# 'సత్తిబాబు'కు సాగిలపడ్డ సచివుడు?

(మొదటిపేజీ తరువాయి..)

బహిష్కరించారు. ఫలితంగా ఎమ్మెల్యేలు కూడా రావడం మానేశారు. దానితో శాసనమండలిలో కూటమి కంటే ఎక్కువ బలం ఉన్న వైసీపీకి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు.

అంటే ఆ హెూదా ప్రకారం ఆయనకు మంత్రులతోపాటు సమానమైన ప్రొటోకాల్ ఉంటుందన్నమాట. ఇటీవలి కాలంలో ఉత్తరాంధ్రపై దృష్టిసారించిన బొత్స, కూటమి సర్కారు తీసు కుంటున్న నిర్ణయాలను తూర్పారపడుతున్నారు. అలాంటి వైసీపీ పక్ష నేత బొత్స కాళ్లను.. సాక్షత్తూ కూటమి లోని మంత్రి ఒకరు మొక్కారని చెబితే మీరు నమ్ముతారా? నమ్మరు కదా? బట్. నమ్మితీరాలి. ఎందుకంటే దానికి టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలే సాక్షులు కాబట్టి. ఈ ఆసక్తికరమైన, నమ్మలేని నిజానికి వేదిక విశాఖపట్నం ఎయిర్‌పోర్టు లాంజ్. ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు విజయవాడ వెళ్లేం దుకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఆ సందర్భంలో వారు వీఐపీ లాంజ్‌లో కూర్చుని కాఫీ తాగుతూ సేదదీరుతున్నారు. అందులో కూటమికి చెందిన మంత్రులు, మాజీమంత్రులు, సీని యర్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారట.

అదే సమయంలో మండలిలో విపక్షనేత , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అక్కడికి చేరుకున్నారు. బొత్సను చూసిన ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి, పరుగున వచ్చి బొత్స కాళ్లను మొక్కడం, బొత్స చిరునవ్వుతో మంత్రిగారి తలపై చేయి పెట్టి ఆశీర్వదించి, హత్తుకోవడం చకచకా జరిగిపోయిందట. ఈ దృశ్యం చూసిన కూటమి ఎమ్మెల్యేలు షాక్ తిన్నారట.

రోజూ తమను నోరారా తిట్టిపోసే వైసీపీ నేత బొత్స కాళ్లకు, తమమంత్రి వెళ్లి కాళ్లు మొక్కడాన్ని జీర్ణించు కోలేక్పోయారట. అదే విషయాన్ని విశాఖకు చెందిన ఓ ఎమ్మెల్యే మంత్రిగారి ముందే అడిగేశారట. మీరు వెళ్లి ఆయనకు మొక్కడం ఏమిటి? ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు అని మనసులోని మాటను కక్కేశారట. అందుకా సచివుడు.. "బొత్స నాకు గురువులాంటి వారు. మాది రాజకీయాలకు అతీతమైన స్నేహం. నాకంటే పెద్దవాడైన బొత్స కాళ్లకు నమస్కరిస్తే తప్పేంట'ని నిర్భయంగా సెలవిచ్చారట.

బాగానే ఉంది. మంత్రిగారికి పెద్దల పట్ల వినయం, భక్తిభావం ఉండటం మంచిదే. మరి అదే సూత్రం ప్రకారం.. టీడీపీ యువ ఎమ్మెల్యేలకు అదే విశాఖ ఎయిర్‌పోర్టులోనో, గన్నవరం ఎయిర్‌పోర్టులోనో, కుదిరితే బెంగళూరు ఎయిర్ పోర్టులోనే వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఎదురుపడిన సందర్భంలో.. ఉత్తరాంధ్ర మంత్రిగారు, 'కులానుబంధం'తో బొత్స కాళ్లకు మొక్కిన మాదిరిగానే, టీడీపీ యువ ఎమ్మెల్యేలు కూడా అదే 'కులానుబంధం'తో.. తమ కంటే వయసులో పెద్దవాడైన జగన్ కాళ్లు మొక్కితే, పార్టీ నాయకత్వం అంతే మౌనంగా ఉంటుందా అన్న ప్రశ్నలు తమ్ముళ్ల నుంచి వినిపిస్తున్నాయి. ఇంతకూ ఇది జరిగింది ఎప్పుడంటే.. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల సమయంలోనట. గత రెండురోజుల క్రితం విశాఖలో ఎమ్మెల్యేలు ఓ ఫంక్షన్‌లో కలిసినప్పుడు వారి లోకాభిరామా యణంలో బొత్స కాళ్లకు తమ ప్రాంతానికి చెందిన ఓ మంత్రిగారు కాళ్లు మొక్కిన వైనం దొర్లిందట. అదేదో సినిమాలో మీది తెనాలి.. మాది తెనాలే అన్న డైలాగ్ గుర్తుకు వస్తే చేసేదేమీ లేదు!

# 'రెడ్డిగారు' రంగంలోకి దిగిపోయారు పుష్పా!

(మొదటిపేజీ తరువాయి..)

సరిగ్గా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసే ఒకరోజు ముందే.. దిల్‌రాజు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రెండుకోట్లు ఇవ్వడం బట్టి, సీఎం భేటీలో ఏం జరగతోందో సులభంగా అర్థమవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అంటే.. బాధిత కుటుంబాన్ని, వివాదానికి కారణమయిన సినిమా యూనిట్ భారీ స్థాయిలో ఆర్థికంగా ఆదుకుందని, సీఎంకు వివరించడమే ఈ సాయం ప్రధాన లక్ష్యమంటున్నారు.

పైగా మృతురాలి భర్త తాను పెట్టిన కేసును కూడా వాపసు తీసుకుంటున్నట్లు చెప్పినందున.. అల్లు అర్జున్‌ను పెద్ద మనసుతో క్షమించి విడిచిపెట్టాలని సినీ పెద్దలు, సీఎం రేవంత్‌రెడ్డిని అభ్యర్థించవచ్చని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఆ సందర్భంలో అర్జున్‌తో రేవంత్‌రెడ్డికి వీడియోకాల్ ద్వారా.. క్షమాపణ చెప్పించేందుకు కూడా ప్రయత్నించే అవకాశాలు లేకపోలేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

ప్రధానంగా పెద్ద హీరోల సినిమా విడుదల రోజు టికెట్ల రేటు పెంపు, బెనిఫిట్ షోల అనుమతిని పునరుద్ధరించాలని, లేకపోతే వందలకోట్లు పెట్టి సినిమాలు తీసే తాము దారుణంగా నష్టపోతామని, రేవంత్‌ను అభ్యర్థించనున్నట్లు తెలిసింది. అసలు రేవంత్‌ను కలిసే ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటని చెబుతున్నారు.

ఇక అక్కినేని నాగార్జున వివాదం కూడా, సీఎం దృష్టికి తీసుకువెళ్లేందుకు సినీ పెద్దలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత, మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై నాగార్జున.. ఆమెపై పరువునష్టం దావా వేశారు. అది ప్రస్తుతం కోర్టులో విచారణ దశలో ఉంది.

కేటీఆర్‌కుసన్నిహితుడైనందుకే, నాగార్జున ఫంక్షన్‌హాల్‌పై ప్రభుత్వం గురిపెట్టిందన్న వ్యాఖ్యలు అప్పుడే వినిపించాయి. ఆ వివాదాన్ని కూడా సమరస్యంగా పరిష్కరించుకునేందుకు సినీ పెద్దలు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. అందులో భాగంగా.. మంత్రి కొండా సురేఖపై వేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకునే ప్రతిపాదన చేసినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదంటున్నారు. రేవంత్‌తో భేటీకి అక్కినేని నాగార్జున, చిరంజీవి, వెంకటేష్, అల్లు అరవింద్, అశ్వనీదత్, సునీల్ నారంగ్‌తోపాటు నిర్మాతమండలి, ఛాంబర్ ప్రతినిధులకు ఆహ్వానం అందింది. మరి ఈ భేటీకి నాగార్జున హాజరవుతారో, డుమ్మా కొడతారో చూడాలి.

ఈ నేపథ్యంలో అందరి చూపు రేవంత్‌తో పరిశ్రమ పెద్దల భేటీ వైపే ఉంది. ఒకవేళ సీఎం రేవంత్.. దిల్‌రాజు నేతృత్వంలో తరలివచ్చే పెద్దలపై క రుణచూపితే.. అల్లు అర్జున్‌పై ఉన్న కేసుల పురోగతి ఏమిటన్న ప్రశ్న సహజంగానే తెరపైకి వస్తుంది. ఇప్పటికే ఆయన మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని, పోలీసులు హైకోర్టులో సవాల్ చేస్తున్న ప్రయత్నాల మాటేమిటి? అర్జున్ రెండు మూడు రోజుల్లో జైలుకు వెళతారని, ప్రభుత్వ న్యాయవాది స్వయంగా మీడియావద్ద స్పష్టం చేశారు. మరి ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి అర్జున్ బెయిల్ రద్దు చేయించే ప్రక్రియ వేగం అందుకుంటుందా? వ్యూహాత్మకంగా ఆలస్యం అవుతుందా? అన్న ఆసక్తికరమైన చర్చకు తెరలేచింది.

అదే సమయంలో ఇకపై కొత్త సినిమాల విడుదలకు బెనిఫిట్‌షోలు, రేట్ల పెంపు ఉండవని స్వయంగా సీఎం, మంత్రి స్పష్టం చేసినందున.. భేటీ నేపథ్యంలో ఆయన ఆ వైఖరికే కట్టుబడి ఉంటారా? సడలిస్తారా? అన్న చర్చకూ ఊపిరిపోసుకుంది. ఒకవేళ తాము ఈ విధానాన్ని సడలించుకుంటే, తమ వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాదం ఉన్నందున, కోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకుంటే, ప్రభుత్వం నుంచి వ్యతిరేకత ఉండదని మధ్యేమార్గంగా వెళతారా?

ఒకవేళ పరిశ్రమ పెద్దల ఒత్తిళ్లకు లొంగకుండా.. సీఎం రేవంత్ తన పాతవైఖరినే కొనసాగిస్తే, ప్రజల్లో ఆయన ఇమేజ్ ఆకాశమంత పెరుగుతుంది. అందుకు భిన్నంగా దిల్‌రాజు ఒత్తిళ్లకులొంగి..టికెట్ల పెంపు-బెనిఫిట్ షోలను పునరుద్ధరించి, అల్లు అర్జున్ వ్యవహారంపై పట్టు సడలిస్తే.. సీఎం రేవంత్‌కు ఈ ఎపిసోడ్‌లో వచ్చిన ఇమేజ్‌కు డ్యామేజీ తప్పదు. రేవంత్ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.




ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

# మోదీజీ.. ఆంధ్రాను ఆదుకోండి!

(మొదటిపేజీ తరువాయి..)

భేటీ అయ్యారు. విశాఖ రైల్వే జోన్ పనుల శంకుస్థాపన, రాష్ట్రంలో చేపట్టిన, చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసే అంశంపై చర్చించారు. అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు చేసినందుకు సిఎం ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం ముఖ్యమంత్రి ప్రధాని మోదీని ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. 45 నిముషాల పాటురాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలు, సమస్యలు వంటి అంశాలపై చర్చించారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీకి వివరించారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎపికి కీలకమైన రెండు ప్రాజెక్టులు గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని...దాని వల్ల జరిగిననష్టాన్ని ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తెచ్చారు. వీటిలో 74 పథకాలను తిరిగి ప్రారంభించామని అన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధానికి వివరించిన సీఎం....ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చూడాలని ప్రధానిని కోరారు.

దీంతో పాటు ఈ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖలకు సంబంధించి అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలని ప్రధానికి సీఎం విన్నవించారు. సాంకేతిక ఇబ్బందులు తొలగితే ప్రాజెక్టు వేగంగా పట్టాలు ఎక్కుతుందని... దీనికోసం సహకరించాని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్తం చేసిందని...5 ఏళ్లకు రావాల్సిన రెవెన్యూ డెఫిషిట్ గ్రాంట్‌ను మూడేళ్లలోనే వాడేసిందని తెలిపిన ముఖ్యమంత్రి.. స్పెషల్ అసిస్టెన్స్ ద్వారా ఆర్థిక సాయం చేయాలని ప్రధానిని కోరారు.

అనంతరం ముఖ్యమంత్రి ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రధానికి అందజేశారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా....తమ వంతుగా రాష్ట్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకునేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను, ఆలోచనలను ప్రధాని మోదీకి సీఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సాయం అందించాలని సీఎం కోరారు.

వచ్చే నెలలో ప్రధాని చేతుల మీదుగా రాష్ట్రంలో భారీగా తలపెట్టిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపే ప్రాజెక్టులపై ప్రధానితో ముఖ్యమంత్రి చర్చించారు.

అనంతరం కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్




తో సిఎం భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వాటిని గాడిన పెట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి కేంద్ర నిధులు విడుదల వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పట్టుకుని ప్రత్యేక సాయం చేయాలని కేంద్ర మంత్రులను సీఎం చంద్రబాబు కోరారు. ఈ భేటీల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్, శ్రీనివాసవర్మ, ఎంపీలు పాల్గొన్నారు.

# ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్ దిశగా పాఠశాల విద్యలో సంస్కరణలు

అమరావతి, మహానాడు: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్ది ఆంధ్రామోడల్ ఎడ్యుకేషన్ ను తెచ్చేందుకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా చర్యలు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేయగా, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి రిక్రూట్ మెంట్ పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టారు. మెగా డిఎస్సీలో ఎక్కువమంది నిరుద్యోగ టీచర్లకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్‌ను పారదర్శంగా నిర్వహించారు.

అత్యంత పారదర్శకంగా నిర్వహించిన టెట్‌లో 1,87,256 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గత ప్రభుత్వం అనాలోచితంగా విడుదల చేసిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గొడ్డలిపోటులాంటి జిఓ 117ని రద్దుచేసి, కొత్త డ్రాఫ్ట్ మోడల్ ను సిద్ధం చేశారు. కొత్తపోస్టుల భర్తీ ప్రారంభమయ్యే లోగా విద్యాబోధనకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 9,197 ఉపాధ్యాయ స్థానాలను సర్దుబాటు ద్వారా భర్తీచేశారు. ప్రభుత్వస్కూళ్లను రాజకీయాలకు అతీతంగా సిఎంతో సహా ఎటువంటి రాజకీయ నేతల ఫోటోలు లేకుండా అకడమిక్ క్యాలెంటర్ రూపొందించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడమేగాక దేశంలోనే తొలిసారిగా 44వేల ప్రభుత్వ పాఠశాలల్లో7 డిసెంబర్ 2024న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంలో నిర్వహించారు. రాబోయే అయిదేళ్లలో ఆంధ్రామోడల్ విద్యావ్యవస్థను తయారుచేసేందుకు గత ఆరునెలలుగా మంత్రి లోకేష్ చేస్తున్న ప్రణాళికాబద్ధమైన చర్యలు సత్ఫలితాలస్తున్నాయి.

## పాఠ్యాంశాల్లో మార్పులకు చర్యలు

మారుతున్న కాలానికి అనుగుణంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020, నిపుణ్ భారత్‌కి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు, పాఠ్య ప్రణాళికలో మార్పులకు కసరత్తు ప్రారంభించారు. విద్యా సంస్కరణల్లో యునిసెఫ్ తోపాటు ప్రథమ్, జె-పాల్, మది, లీడర్ షిప్ ఈక్విటీ (ఎల్ఎఫ్ఇ) వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో భాగంగా ఉత్తమ బోధనా పద్ధతులకు శ్రీకారం చుట్టారు. బడిబయట ఉన్న 84,640 మంది విద్యార్థులకు నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్లు, సీజనల్ హాస్టల్స్ ద్వారా మెయిన్ స్ట్రీమ్ లోకి తెచ్చారు.

ప్రతి బిడ్డను సమర్థవంతంగా ట్రాక్ చేయడానికి , హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్, పాఠశాల విద్యా విభాగాల నుండి డేటాబేస్‌లను సమగ్రపరిచేందుకు చర్యలు చేపట్టారు. నమోదు చేసుకున్న విద్యార్థులలో 80% మందికి ఏపీఏఏఆర్ ఐడీలు రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఐఐటీ మద్రాస్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. ఎస్‌సీఈఆర్‌టీలో ఖాళీలను భర్తీ చేశారు.

కెజిబివిల్లో 342 మంది బోధన, 991 మంది బోధనేతర సిబ్బందిని నియమించారు. కెరీర్ ప్లానింగ్, మానసిక ఎదుగుదల, సంఘర్షణల పరిష్కారంలో విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి 255 మంది కెరీర్, మానసిక ఆరోగ్య సలహాదారులను నియమించారు. వికలాంగుల హక్కుల చట్టం అమలులో ఉత్తమ రాష్ట్రంగా నిలిపినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సర్వశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు ఇటీవల డిల్లీలో జాతీయ అవార్డును అందుకున్నారు.

## అకడమిక్, మౌలిక సదుపాయాలకు స్టార్ రేటింగ్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 44వేల పైచిలుకు పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ప్రతిభ ఆధారంగా అకడమిక్ స్టార్ రేటింగ్, తరగతి గదుల్లో మౌలిక వసతులు, టాయ్ లెట్లు, మంచినీటి సౌకర్యం వంటి 18 అంశాల ప్రాతిపదికన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ స్టార్ రేటింగ్ ఇచ్చారు. ఆయా పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న రేటింగ్ మెరుగుదలకు రూట్ మ్యాప్ నిర్దేశించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో టీచ్ టూల్ ఉపయోగించి ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను అంచనావేసి బోధనా పద్ధతుల మెరుగుదలకు చర్యలు చేపట్టారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించేందుకు జనవరి నుంచి కేజీబీవీ స్కూళ్లలో డైట్ ఛార్జీలను 1,400 నుండి 1,600కి పెంచేలా ఉత్తర్వులు జారీచేశారు. మెగా పేరెంట్-టీచర్ సమా వేశాల సంద ర్భంగా, విద్యార్థుల పనితీరుతో పాటు పాఠ్యాంశాలు, పాఠ్యేతర కార్యకలాపాలలో వారు సాధించిన విజయాలను పొందుపరుస్తూ హెూలిస్టిక్ రిపోర్ట్ కార్డ్‌లు తల్లిదండ్రులకు అందజేశారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'భోజనం'

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదల కోసం గత ఆరునెలల్లో ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఆయా కళాశాలల పనివేళలను ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు పొడిగించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్‌లు, ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఉన్నత పాఠశాల ప్లస్‌లను కవర్ చేస్తూ 2024-25 విద్యా సంవత్సరంలో 2 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, స్కూల్ బ్యాగ్‌లు ఉచితంగా అందజేశారు. ఆర్‌జేడీల పర్యవేక్షణలో జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో అకడమిక్ గైడెన్స్, మానిటరింగ్ సెల్‌లు ఏర్పాటుచేశారు. 11వ, 12వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల కోసం కేంద్రీకృత ప్రశ్నపత్రాల తయారీ విధానాన్ని ప్రవేశపెట్టారు. జనవరి, ఫిబ్రవరి 2025లో నిర్వహించే రెండు ప్రీ-ఫైనల్ పరీక్షలు కూడా ఇదే విధానంలో నిర్వహిస్తారు. వెనుకబడిన విద్యార్థుల ప్రాక్టీస్ కోసం విద్యార్థులందరికీ కొచ్చన్ బ్యాంకులను అందజేశారు. ఉత్తీర్ణత శాతం మెరుగుదలకు ప్రతి 10-15 మంది విద్యార్థులను టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌తో అనుసంధానం చేస్తూ అన్ని జూనియర్ కళాశాలల్లో మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ అమలు చేస్తున్నారు. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల కోసం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జనవరి నుంచి మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని నిర్ణయించారు.

## రాబోయే ఆరునెలలకు రూట్ మ్యాప్!

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రమాణాలు మెరుగుపర్చేందుకు రాబోయే ఆరునెలల్లో చేపట్టాల్సిన చర్యలపై రూట్ మ్యాప్ రూపొందించారు. స్కూళ్లవారీగా ఆయా పాఠశాలల వాస్తవ స్థితిని తెలుసుకునేందుకు "ఒక పాఠశాల-ఒక యాప్" పేరుతో సమగ్ర డాష్‌బోర్డ్ సిద్ధమవుతోంది. రాష్ట్రస్థాయి సైన్స్ ఎక్స్‌పో, జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేతృత్వంలో స్పోర్ట్స్/గేమ్స్ మీట్ నిర్వహించాలని నిర్ణయించారు. విద్యా సంవత్సరం చివరి పనిదినం రోజున మరోమారు మెగా పీటీఎం నిర్వహించి విద్యాప్రమాణాల మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించాలని నిర్ణయించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాడే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద 1 నుండి 12 తరగతులకు కొత్త యూనిఫారాలు, బ్యాగ్‌లను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్, మాన్యువల్, నోట్‌బుక్‌లు, రికార్డులను అందజేయాలని నిర్ణయించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 26, డిసెంబర్ 2024

డిజిటల్ మీడియాలో ..

## జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



# రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం దారుణం

- **27న విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు**
- **ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటం**
- **అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, వినతిపత్రాల సమర్పణ**
- **ప్రజాభాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
- **తాజా వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా నిలవాలి**
- **పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన వైయస్ఆర్ సిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి**



**తాడేపల్లి:** కూటమి ప్రభుత్వం ప్రజలపై రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోపడాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన తలపెట్టిన ర్యాలీలు, వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు.

తాడేపల్లి వైయస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా పార్టీ అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజలపై వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారంను విధించడం దుర్మార్గమని అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి రాగానే ఏకంగా రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారంను విధించడం దారుణం. దీనిని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ సిపి ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈనెల 27వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజా భాగస్వామ్యంతో విద్యుత్ కార్యాలయాలకు ర్యాలీలు నిర్వహించాలి. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ మెమోరాండంలను సమర్పించాలి. అన్ని నియోజకవర్గాల ఇన్ చార్జీలు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.

ఇప్పటికే రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో పార్టీ శ్రేణులతో సమావేశాలు జరిగాయి. అన్ని జిల్లాల్లోనూ వైయస్ఆర్ పోరుబాట పేరుతో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల పక్షాన వైయస్ఆర్ సిపి చేపట్టిన ఈ నిరసనలపై ఇప్పటికే ప్రజల్లో ఆదరణ కనిపిస్తోంది. ప్రజాసమస్యలపై వైయస్ఆర్ సిపి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తోంది. విద్యుత్ చార్జీల పెంపుదల అన్ని వర్గాలపై ఆర్థికంగా భారం మోపుతోంది. అయా వర్గాలు కూడా దీనిని వ్యతిరేకిస్తున్నాయి.

వారంతా వైయస్ఆర్ సిపి తలపెట్టిన నిరసనల్లో పాల్గొనేందుకు సిద్దంగా ఉన్నారు. ఇటువంటి ప్రజాసంఘాలు, సంస్థలను కూడా కలుపుకుని నిరసన ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించాలి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ కార్యక్రమం ద్వారా పాలకులకు అర్థం కావాలి. సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

పార్టీ శ్రేణులు, గ్రామ, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలి. ఇందుకోసం పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీలు ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజా సమస్యలపై తక్షణం స్పందించడం ద్వారానే ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం మరింత పెరుగుతుంది. ప్రజలకు వైఎస్ఆర్ సిపి కష్ట సమయంలో అండగా ఉంది అనే సంకేతాలను పంపాలి.

అలాగే తాజాగా వర్షాల వల్ల ధాన్యం తడిచిపోయి, ఇబ్బంది పడుతున్న రైతుల పరిస్థితిని తెలుసుకునేందుకు పార్టీ నేతలు రైతులను కలుసుకోవాలి. వారికి వచ్చిన కష్టంలో అండగా ఉంటామనే భరోసాఅందించాలి.



హైదరాబాదులోని అన్వయ కన్వెన్షన్ నందు వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పీవీ సింధు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ స్టేట్ మీడియా ఇన్ ఛార్జ్, మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం, రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మ ప్రచారక్.



అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథంని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# బీజేపీ అంటే సుపరిపాలన

- **కార్గిల్ యుద్ధంలో ఎక్కువ త్యాగాలు చేసింది మా హిమాచల్ ప్రదేశ్ సైనికులే**
- **టెలికాం సాంకేతికత నుంచి టెక్నాలజీ వరకు.. వాజ్ పేయి చలవే**
- **దీన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారు**
- **మోదీ కేవలం భారతీయులకే నేత కాదు.. యావత్ ప్రపంచానికి నేత**
- **అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్**



**హైదరాబాద్:** అటల్ జీ జీవితం ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభమై.. మంచి రచయితగా, కవిగా, ప్రజలను సమ్మోహన పరిచే వక్తగా.. రాజనీతిజ్ఞుడిగా,ప్రధానమంత్రిగా.. బాధ్యతగల భారతీయుడిగా.. ఇలా బాధ్యతలు తీసుకున్న ప్రతి చోటా తన ముద్ర వేశారు.

వారు అస్తమించిన తర్వాత ఏయిమ్స్ నుంచి ఇంటి వరకు.. అక్కడినుంచి 'సదైవ అటల్' వరకు బీజేపీ అగ్ర నేతలు,కార్యకర్తలతోపాటుగా వేలాదిమంది జనం అభిమానంతో నడిచారు. ఇది వారి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానానికి, గౌరవానికి నిదర్శనం.

స్వర్గీయ నరసింహారావు తో వాజ్ పేయి కి ఉన్న పరస్పర గౌరవం వెలకట్టలేనిది. మా పార్టీ కూడా నరసింహారావు ని అంతే గౌరవ భావంతో గౌరవించుకుంది. కాంగ్రెస్ పార్టీ.. ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య విలువలను హత్యచేసింది. మా పార్టీ, వాజ్ పేయి .. నిరంతరం ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పనిచేశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి భారతరత్న ఇవ్వకుండా కాంగ్రెస్ అడ్డుకుంటే.. మా పార్టీ అంబేద్కర్‌ని గౌరవించుకుంది. ఇప్పటికీ అధికార, విపక్షాల సీనియర్ నాయకులు వాజ్ పేయి ని గౌరవించేందుకు కారణం వారి వ్యక్తిత్వం. 1998 నుంచి నేటి వరకు ఎన్డీయే ధర్మాన్ని మేం నిర్వర్తించాం. నిర్వర్తిస్తూనే ఉన్నాం. కార్గిల్ యుద్ధంలో ఎక్కువ త్యాగాలు చేసింది మా హిమాచల్ ప్రదేశ్ సైనికులే. 4గురికి పరమవీర చక్ర అవార్డులు వస్తే అందులో ఇద్దరు మా హిమాచల్ వారే.. కార్గిల్ యుద్ధ సమయంలో నరేంద్రమోదీ కార్గిల్‌కు వెళ్లినపుడు.. సైనికులు.. భారత్ మాతాకీ జై, అటల్ బిహారీ వాజ్ పేయికి జై అని నినాదాలు చేసినప్పుడు ఆశ్చర్య పోయారు. ఇందుకు కారణం.. యుద్ధాన్ని ఆపాలని అమెరికా అధ్యక్షుడు ఒత్తిడి చేస్తే.. వాజ్ పేయి.. మీరు.. వెనక్కు తగ్గేది లేదని, నా భూభాగాన్ని ఒక్క ఇంచుకూడా వదిలేది లేదని చెప్పారు. ఇది సైనికుల్లో స్థైర్యాన్ని నింపింది.

సైనికులు యుద్ధానికి వెళ్తే.. వారి ట్రంకు పెట్టే మాత్రమే వెనక్కు వచ్చేది. కానీ యుద్ధంలో అమరులైన సైనికుల పార్థివదేహాలను గౌరవప్రదంగా వారి కుటుంబాలకు చేర్చారు. వాజ్‌పేయి స్వప్నమైన వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ను మోదీ నెరవేర్చారు. 1997లో భారతదేశం స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో.. విదేశాల్లో మనల్ని బిచ్చ గాళ్లు, పాములు పట్టుకునే వాళ్లని అవహేళన చేశారు. చాలా బాధనిపించింది.

కానీ రెండేళ్లలో ఆ పరిస్థితి పూర్తిగా మారింది. వాజ్ పేయి నేతృత్వంలోఎన్డీయేప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. భారతదేశం అణ్వస్త్ర దేశంగా గుర్తింపు పొంది, ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. మన దేశాన్ని విమర్శించిన అంతర్జాతీయ పత్రికలే.. గొప్పదనాన్ని కీర్తిస్తూ వ్యాసాలు రాశాయి. అదీ.. సమర్థవంతమైన నాయకుడి నేతృత్వంలో, దేశం ఎలా ఉంటుందనడానికి ఉదాహరణ.

సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం ముందుకెళ్లేందుకు.. జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదాన్ని వాజ్ పేయి తీసుకొచ్చారు. టెలికాం సాంకేతికత నుంచి టెక్నాలజీ వరకు.. వాజ్ పేయి చలవే. దీన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనతో ప్రతి గ్రామాన్ని రోడ్లతో అనుసంధానించారు. సర్వశిక్షా అభియాన్ తో.. పాఠశాల పిల్లలకు భవనాలు, బెంచీలు అందించేందుకు కృషిచేశారు. అందుకే బీజేపీ అంటే.. సుపరిపాలన.

370 ఆర్టికల్ తొలగించాలి.. ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండొద్దని మా అగ్రనేతలు శ్యామాప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ, వాజ్ పేయి సంకల్పిస్తే.. మోదీ దాన్ని పూర్తిచేశారు. మనమంతా కలిసి వారి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలి. భవిష్యత్ తరాలకు ఆయన జీవిత విలువలను తెలియజేయాలి. ఇవాళ మోదీ కేవలం భారతీయులకే నేత కాదు.. యావత్ ప్రపంచానికి నేత.

అటల్ జీ స్వప్నాన్ని.. మోదీ గారు ముందుకు తీసుకెళుతున్నారు. ఈ విషయంలో మనమంతా కార్యకర్తలుగా కష్టపడి పనిచేస్తూ.. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే విషయంలో భాగస్వాములమైదాం. తెలంగాణలో వాజ్‌పేయి వెళ్లిన ప్రతిచోటా ఘనంగా కార్యక్రమాలు నిర్వహిద్దాం. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాడు అమలైన చోట్ల కార్యక్రమాలు నిర్వహిద్దాం. మనమంతా కలిసి పనిచేద్దాం.


జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

3

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 26, డిసెంబర్ 2024


# జనవరి 8న ఏపీకి ప్రధాని రాక

- **రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**
- **అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్**

**అనకాపల్లి:** ప్రధాని మోదీ ఏపీ రానున్నారు.జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారు అయ్యింది. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టిపిసి, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లి లో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. వాస్తవానికి నవంబరులోనే ప్రధాని వీటికి శంకుస్థాపన చేస్తారని అంతా భావించారు. అందుకు షెడ్యూల్ కూడా ఖరారు చేశారు.

ఇంతలో తుఫాన్ రావడంతో వాయిదా పడింది ఆ కార్యక్రమం. నవంబర్ 29న ప్రధాని మోదీ పర్యటనను ఫిక్స్ చేశారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేశారు. కానీ తుఫాన్ కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు తాజాగా జనవరి 8న ప్రధాని మోదీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖాయమైంది.

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారిక కార్యక్రమాల్లో ప్రధాని మోడీ పాల్గొనడం ఇదే తొలిసారి. దేశానికి మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు మోది. ఏపీలో కూటమి ప్రభుత్వం రావడంతో సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి మోడీ హాజరయ్యారు.

అయితే ఇప్పుడు తొలిసారిగా అధికారికంగా ఏపీలో పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగిన విధంగా భారీగా సన్నాహాలు చేస్తోంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లను మంత్రి లోకేష్‌తో పాటు అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొనున్నారు.



### రైల్వే జోన్‌కు సైతం

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్టిపిసి నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్ తో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. సుమారు 85 వేల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ద్వారా 25 వేల మందికి ఉపాధి లభించనుంది. విశాఖపట్నం ప్రతిష్ట కూడా మరింత పెరగనుంది. విశాఖను గ్రోత్ హబ్‌గా ప్రకటించిన కేంద్రం.. దానికి సంబంధించి కార్యాచరణ చేపట్టింది.

మరోవైపు ఏపీ ప్రజలకు పదేళ్లుగా ఊరిస్తూ వస్తున్న రైల్వే జోన్‌కు కూడా ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఉమ్మడి ఏపీ విభజన చట్టంలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించబడింది. అయితే పదేళ్లు దాటుతున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడం, ఎన్డీఏలో టీడీపీ కీలక భాగస్వామ్యం కావడంతో కదలిక వచ్చింది. కాగా తాజాగా ఖరారైన ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పూర్తి షెడ్యూల్ వెల్లడించారు.

# బంగ్లాదేశ్‌కు త్రిపుర కరెంట్ కట్?

- **తక్షణమే 200 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆదేశం**
- **త్రిపుర సీఎం మాణిక్ సాహా వెల్లడి**

**త్రిపుర:** తన దేశంలో భారత వ్యతిరేకశక్తులను ప్రోత్సహిస్తూ, హిందు, క్రైస్తవ, బౌద్ధులపై దాడులు చేయిస్తున్న బంగ్లాదేశ్‌కు త్రిపుర సీఎం షాక్ ఇచ్చారు.

ఆ దేశానికి సరఫరా చేస్తున్న విద్యుత్‌లో ఆటంకాలు లేకుండా ఉండాలంటే తమ బకాయిలు చెల్లించాలని అల్టిమేటమ్ ఇచ్చారు. బంగ్లాదేశ్‌కు 60–70 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేసేందుకు త్రిపుర స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్, బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. బంగ్లాదేశ్ తమకు 200 కోట్ల రూపాయలు చెల్లిం చాలని త్రిపుర సీఎం మీడియాకు వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా బంగ్లాదేశ్‌కు త్రిపుర విద్యుత్తును సరఫరా చేస్తోంది. బంగ్లాదేశ్




త్వరలోనే బకాయి సొమ్ము చెల్లిస్తుం దని, విద్యుత్ సరఫరా కొనసాగించాలంటే డబ్బులు చెల్లించక తప్పదని, బంగ్లాదేశ్‌కి విద్యుత్తు సరఫరాను నిలిపివేయడంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు.



# దేశ గమనాన్ని మార్చిన నేత వాజ్ పేయి

- **శతజయంతి వేడుకలలో ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ:** భారతరత్న , మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్పేయి భారత్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశ గమనాన్ని మార్చారని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. వాజ్పేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎంజీ రోడ్డు లోని రామ్మోహన్ గ్రంథాలయంలో వాజ్పేయి విజ్ఞాన కేంద్రాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అటల్ బిహారీ వాజ్పేయి దేశ గమనాన్ని మార్చిన గొప్ప నేత అని కొనియాడారు. ఆధునిక భారత్ నిర్మాణంలో అటల్ జీ కీలకపాత్ర పోషించారని రాజకీయాలలో విలువలకు పట్టం కట్టారన్నారు. ప్రధానిగా పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలకు బాటలు వేస్తే అనంతరం ఆస్ఫూర్తిని వాజ్పేయి కొనసాగించారని తెలిపారు.వాజ్పేయి దూరదృష్టి కలిగిన వ్యక్తి అని జాతీయ రహదారులు, పోర్టులు అనేకం ఆయన పాలనా కాలంలోనే ఊపిరి పోసుకున్నాయన్నారు.

తన పాలనా దక్షణతో అజాతశత్రువుగా కీర్తింపబడ్డారని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో కీలకపాత్ర పోషించిన రాజా రామ్మోహన్ రాయ్ గ్రంథాలయానికి రావడం సంతోషకరమన్నారు. 115 ఏళ్లచరిత్ర కలిగిన గ్రంథాలయంలో 20వేల పుస్తకాలను పొందుపరచడం అభినందనీయం అని కొనియాడారు. స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన రాజా రామ్మోహన్ రాయ్ గ్రంథాలయంలో వాజ్పేయి విజ్ఞాన కేంద్రం ప్రారంభించడం అభినందనీయమని గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి హామీ ఇచ్చారు.

అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ.. రాజా రామ్మోహన్ రాయ్ గ్రంథాలయం శతాబ్దికాలంగా ఎన్నో లక్షల మందికి విజ్ఞానాన్ని అందించిందన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలను పోగొట్టడానికి గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా ఉన్నాయన్నారు.ఈ గ్రంథాలయంలో వాజ్పేయి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఆయన చేపట్టిన అనేక ప్రాజెక్టులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ గ్రంథాలయ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు, కార్యదర్శి వేములపల్లి కేశవరావు, గుమ్మల రామచంద్రరావు, ప్రొఫెసర్ ఎం సి దాస్, తంగిరాల రఘురాం, కూటమి నేతలు నాగుల్ మీరా, అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెస్ భేగ్, బొమ్మసాని సుబ్బారావు, ఉమ్మడి చంటి, తదితరులు పాల్గొన్నారు.



## సూరత్‌లో సూయెజ్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్ స్థాయికి
# శుద్ధి చేయడం అభినందనీయం

- తన సూరత్ పర్యటనలో స్వయంగా ఆ నీటిని తాగి అక్కడి కార్పొరేషన్ అధికారులను ప్రశంసించిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



సూరత్: గత కొద్ది రోజులుగా దేశంలోని వివిధ రాష్ట్రాలు పర్యటించి అక్కడి నగరాల పారిశుధ్య నిర్వహణకు అధికారులు ఎలాంటి విధానాలు అమలు చేస్తున్నారు అనే విషయాలు తెలుసుకోవడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మరియు ఆయన సభ్యుల బృందం వరుస పర్యటనలు చేస్తూ అధ్యయనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గుజరాత్ నగరంలోని సూరత్ మహానగరంలో పర్యటించారు.

అక్కడ పారిశుధ్య నిర్వహణకు అవలంభిస్తున్న విధి విధానాలను చూసిన స్వచ్ఛాంధ్ర సభ్యుల బృందం ఆశ్చర్యం వ్యక్తం చేసింది.. ఒకప్పుడు పారిశుధ్య లేమితో మురికి కూపంలా ఉండటమే కాకుండా "ప్లేగు" వ్యాధి కూడా విస్తరించిన సూరత్ మహానగరం ఇప్పుడు పరిశుభ్రతలో దేశంలోనే ఒక అగ్రగామి నగరంగా రూపాంతరం చెందడానికి ముఖ్య కారణం రామచంద్రరావు అనే తెలుగు ఐఏఎస్ అధికారి సూరత్ మునిసిపల్ కమీషనర్ గా ఉండటమేనని పట్టాభి తెలిపారు.

ఒక నగరం అపరిశుభ్రత నుంచి బయటపడి స్వచ్ఛమైన నగరంలా మారడానికి కృషి చేసిన రామచంద్రరావు తెలుగు వారవడం చాలా సంతోషంగా ఉందని అది తెలుగు వారందరికీ గర్వ కారణం అని పట్టాభిరామ్ తెలిపారు. అలాగే తమ పర్యటనలో భాగంగా అనేక ఆసక్తికరమైన విషయాలు గమనించడం జరిగిందని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కూడా సూరత్ నగరంలోచాలా అద్భుతంగా చేస్తున్నారని పట్టాభి తెలిపారు.

దాదాపుగా 2,285 కిలోమీటర్ల సూయెజ్ పైప్ లైన్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకుని 11 ఎస్టిపిల ద్వారా నగరంలో నుంచి వస్తున్నటువంటి దాదాపు 1076 MLD డ్రైనేజ్ వాటర్ మొత్తాన్ని ట్రీట్ చేస్తున్నారని దానిని మరలా రెండవ సారి టెరిషరీ ట్రీట్మెంట్ కూడా చేసి సూయేజ్ వాటర్ నీ డ్రింకింగ్ వాటర్ స్థాయికి మారుస్తున్నారని పట్టభిరామ్ తెలిపారు.. అలా నగరంలో నుంచి వస్తున్న డ్రెయినేజీ వాటర్ లో దాదాపు 30 శాతం అనగా 370 mld వాటర్‌నీ చుట్టు పక్కల ఉన్న టెక్స్ టైల్ పార్క్‌కి, పరిశ్రమలకి సరఫరా చేస్తున్నారని పట్టాభి తెలిపారు.

స్వయంగా ఈ ఎస్టిపి ప్లాంట్స్, టెరిషరీ ప్లాంట్స్ ద్వారా మురికి నీటిని శుద్ధి చేసే విదానాన్ని అంతా పర్యవేక్షించడం తో పాటు ఆ శుద్ధి చేసిన నీటిని నాతో పాటు మా కార్పొరేషన్ సభ్యుల బృందం తాగారని పట్టభిరామ్ తెలిపారు.. చూడగానే ముక్కు మూసుకుని పక్కకి వెళ్ళిపోయే మురుగునీటిని మార్చి తాగునీటి దశకు తీసుకురావడం నిజంగా గొప్ప విషయమైతే అదే వాటర్ నీ పరిశ్రమలకి కూడా సరఫరా చేసి ఇప్పటివరకూ సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ 600 కోట్లు ఆర్జించి ఈ విదానాన్ని ఆదాయ వనరుగా కూడా మార్చుకోవడం చాలా పెద్ద విషయమని పట్టభిరామ్ తెలిపారు.

ఈ స్థాయి టెరిషరీ ప్లాంట్స్ నీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టాభిరామ్ తెలిపారు.. గతంలో సింగపూర్ లో సూయెజ్ వాటర్ ను ట్రీట్ చేసి డ్రింకింగ్ వాటర్ స్థాయికి మారుస్తున్న విషయం గురించి విన్నామని.. కానీ సూరత్ లో కళ్ళారా చూసామని ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో జనసాంద్రత ఎక్కువ కలిగిన తిరుపతి, రాజమండ్రి,విశాఖ పట్టణం, విజయవాడ, నెల్లూరు,కర్నూలు లాంటి అనేక మహా నగరాల్లో పెద్ద ఎత్తున డ్రెయినేజీ ద్వారా వస్తున్న మురుగునీటిని అక్కడ ఉన్న ఎస్టిపీలను ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఆధునీకరించి సూయేజ్ వాటర్ నీ డ్రింకింగ్ వాటర్ స్థాయికి మార్చి పరిశ్రమలకి తదితర అవసరాల వినియోగానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కృషి చేస్తుందని త్వరలోనే ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డీ పట్టాభిరామ్ స్పష్టం చేశారు.





# తల్లితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్

పులివెందుల: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నాలుగు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా ఇవాళ పులివెందుల సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తన తల్లి వైఎస్ విజయమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లి చేయి పట్టుకుని కేక్ కట్ చేయించారు. కుమారుడిని దగ్గరకు తీసుకుని తల్లి విజయమ్మ ఆప్యాయంగా ముద్దు పెట్టారు.

అంతకుముందు క్రిస్మస్ వేడుకల కోసం చర్చికి చేరుకున్న జగన్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ఇక ఇడుపులపాయ ప్రేయర్ హాల్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్, విజయమ్మతో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. గురు, శుక్రవారం కూడా మాజీ సీఎం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కాగా, క్రిస్మస్ వేడుకల సందర్భంగా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను జగన్ ఆవిష్కరించారు.

# పశ్చిమలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

- వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ: ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పశ్చిమ నియోజకవర్గంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు శాసనసభ్యులు సుజనా చౌదరి పేర్కొన్నారు. భవానిపురం 40వ డివిజన్ లారీ స్టాండ్ ప్రాంతంలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో రూ 3 కోట్ల 30 లక్షలతో నూతనంగా నిర్మించిన మంచినీటి ట్యాంకును బుధవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో గుర్తిస్తూ ఆయా సమస్యలను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. 1 లక్షా 50 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకు ద్వారా గాంధీ బొమ్మ రోడ్డు, కోళ్ల ఫారం రోడ్డు, చర్చి రోడ్డు, ఆకుల రాజేశ్వరరావు రోడ్డు, ఆర్టీసీ వర్క్ షాప్, టెలిఫోన్స్ కాలనీలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. సుజనా ఫౌండేషన్ ద్వారా పశ్చిమ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు.

కార్యక్రమంలో కూటమినేతలు నాగుల్ మీరా, బొమ్మసాని సుబ్బారావు, అబ్దుల్ ఖాదర్, మహాదేవు అప్పాజీరావు, హర్షద్, మరుపిళ్ల రాజేష్, గుడివాడ నరేంద్ర రాఘవ, అత్తులూరి పెద బాబు, బెవర మురళి, పైలా సురేష్ స్థానిక కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్ ఈ ఈ వెంకటేశ్వర రెడ్డి, డి ఈ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

- తక్షణమే ప్రతి మహిళకు రూ 2500 ఇవ్వాలి
- 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది ?
- తులం బంగారం ఏమైంది?
- క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ / మెదక్: కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం, వివక్ష ఎందుకని నిలదీశారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తక్షణమే మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం, 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలను పంపిణీ చేసే కార్యక్రమాలను మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు.

క్రిస్మస్ సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మెదక్ చర్చిని సందర్శించారు. అక్కడ ప్రార్థనలు చేశారు. అనంతరం మెదక్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని విమర్శించారు. "క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు నెలకు 2500 ఇస్తామని ప్రకటిస్తారని మహిళలు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారు.

కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదు." అని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం దారుణమని అన్నారు.

ఈ పథకాన్ని నిలిపివేయడం వల్ల ప్రసవాలకు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని, తద్వారా ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాల రేటు పెరగడం ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వానికి సూచించారు. "కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదు. నిబంధనల పేరిట కారు ఉందనో, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారనో, మరైనా సాకు చెప్పి సాగు చేసే రైతులకు రైతు భరోసా ఎగ్గొడితే చూస్తూ ఊరుకోబోము"

రాష్ట్రంలో ఇప్పటి వరకు 30 శాతం వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సేకరించలేదని ఎండగట్టారు. ధన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం... ఇప్పుడు కేవలం సన్న వడ్లకే పరిమితం చేసిందని, అది కూడా సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. మాట మార్చడం తప్పా ప్రభుత్వంలో ఏం కనిపించడం లేదని, మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

చెక్కర ఫ్యాక్టర్లను ఎప్పుడు తెరిపిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బోధన్, మెదక్ తో పాటు ఇతర మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కాబట్టి ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా రేషన్ కార్డులు ఇవ్వలేదని, వాటిని త్వరగా జారీ చేసి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేదయం దారుణమని అన్నారు. కేసీఆర్ పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మరోవైపు, తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ కు క్రైస్తవులకు పేగుబంధం ఉందని, తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదని గుర్తు చేశారు. మత సహనానికి నిదర్శనం మెదక్ అని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు.

కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు మఠం భిక్షపతి, మేడే రాజీవ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు



## విదేశీ గడ్డపై వాజపేయి అమృతం కురిపిస్తే..
# రాహుల్ విషం కక్కుతున్నారు

- కాంగ్రెస్‌కు దేశంపై చిత్తశుద్ధి లేదు
- విదేశాల్లో సొంత దేశ వ్యవస్థపై విద్వేషం
- మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు (సుపరిపాలన దినోత్సవం) సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సభలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్:సిద్ధాంతానికి అనుగుణంగా, కార్యకర్తల ఆధారంగా పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ. వాజ్ పేయి తన జీవితాంతం నైతిక విలువలతో.. పత్రికా విలేకరిగా, జనసంఘ్ పార్టీ అధ్యక్షుడిగా, పార్లమెంటు సభ్యులుగా, జనతా పార్టీలో విదేశాంగ మంత్రిగా, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ప్రధానమంత్రిగా సుదీర్ఘమైన రాజకీయ పరిపాలన అందించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా తలొగ్గకుండా పనిచేస్తూ, లక్షలాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ముందుకు నడిపించిన గొప్ప యోధుడు వాజ్ పేయి.(వాజ్‌పేయి స్థాపించిన భారతీయ జనతా పార్టీలో మన మంతా సభ్యులుగా చేరడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తు న్నాను. దేశంలో పాస్ పోర్టు రావాలంటే సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితుల నుంచి... సులభతరంగా ప్రతిఒక్కరికి పాస్‌పోర్టు వచ్చేలా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఐక్యరాజ్యసమితిలో మొదటిసారిగా హిందీలో ప్రసంగించి భారతదేశం యొక్క ప్రత్యేకతను చాటిచెప్పారు.

ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇతర దేశాల ప్రతినిధులు ఆ దేశానికి చెందిన జాతీయ, ప్రాంతీయ భాషల్లో మాట్లాడుతుంటే.. తాను కూడా భారతీయ భాష (హిందీ)లో మాట్లాడుతామంటూ మొరార్జీ దేశాయ్ అనుమతితో ఐక్యరాజ్యసమితి సదస్సులో ప్రసంగించారు. ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన విషయం.

నేడు లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీమాత్రం విదేశాలకు వెళ్లి భారతదేశంపై విషం కక్కుతూ, రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేస్తూ, ప్రపంచ దేశాల్లో భారతదేశానికి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తిస్తున్నాడు. భారతదేశంలోని పార్లమెంటు వ్యవస్థకు వ్యతిరేకంగా, ఎన్నికల కమిషన్ కు, న్యాయస్థానాలు, రక్షణ వ్యవస్థకు వ్యతిరేకంగా, అవహేళన చేస్తూ రాహుల్ మాట్లాడుతున్నాడు.

కాంగ్రెస్ పాలనలో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు.. ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న అటల్ బిహారీ వాజ్ పేయి ని ఐక్యరాజ్యసమితి సదస్సులో పాల్గొనాలని కోరి, భారత ప్రతినిధిగా పంపించారు. వాజ్ పేయి దేశ గౌరవాన్ని మరింత పెంచేలా ప్రపంచ వేదికపై మాట్లాడారు. దీంతో, ఈనాటి ప్రతిపక్ష నాయకుడికి, ఆనాడు ప్రతిపక్ష నాయకుడికి ఎంత తేడా ఉందో అర్థం చేసుకోవచ్చు.

రూ.77 వేల కోట్లతో స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు పేరుతో జాతీయ రహదారులు నిర్మించి అన్ని రాష్ట్రాలను అనుసంధానం చేసేలా పాలన అందించారు. అదే స్ఫూర్తితో నరేంద్ర మోదీ అన్ని జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేసేలా పనిచేస్తున్నారు.

వాజ్ పేయి ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా ప్రత్యేక కార్యాచరణతో ప్రతి గ్రామంలో రోడ్లు నిర్మించారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టి రైతలును ప్రోత్సహించారు. దేశంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పేద ప్రజలకు అనేక ఇండ్లు కట్టించారు. వాజ్ పేయి హయాంలో దేశంలో వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనకు సంబంధించిన జాతీయ కార్యక్రమాన్ని హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలోనే ప్రారంభించారు. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన కార్యక్రమం తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోని పేదలకు ఇండ్లు కట్టివ్వలేదు. కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లకు భూమిపూజ కూడా చేయలేదు.

కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ ను ఓడించడంలోనూ వాజ్ పేయి కీలక పాత్ర పోషించారు. భారత భద్రతా అవసరాల నిమిత్తం అమెరికా ఒత్తిళ్లకూ లొంగకుండా వాజ్‌పేయి సారథ్యంలోని ప్రభుత్వం అణుశక్తి దేశంగా భారత్‌ను తయారు చేసుకునేందుకు రాజస్థాన్ లోని ప్రోఖ్రాన్‌లో అణుపరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. భారత్ ను అణుశక్తి కలిగిన దేశంగా నిర్మించారు. వాజ్‌పేయి కఠోరమైన జాతీయ భావజాలంతో పని చేశారు. పార్లమెంటులో వాజ్ పేయి ఉపన్యాసాన్ని అన్ని పార్టీల నాయకులు శ్రద్ధగా వినేవారు. వాజ్ పేయి బహిరంగ సభకు స్వచ్ఛందంగా లక్షలాది మంది ప్రజలు తరలివచ్చేవారు. దేశ రక్షణ కోసం, భారతదేశ గౌరవం కోసం వాజ్ పేయి నాయకత్వంలో ప్రారంభించిన భారతీయ జనతా పార్టీలో పనిచేసే అవకాశం మనకు లభించింది. ప్రజల మద్దతుతో ఈరోజు అధికారంలో ఉన్నాం.

నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అద్భుత పరిపాలనను అందిస్తున్నారు. విదేశాంగ విధానంలో, ప్రజలకు సేవచేసే వెల్ఫేర్ యాక్టివిటీస్ లో మార్పులు తీసుకొచ్చారు. డిజిటల్ ఇండియాతో కొత్త సాంకేతికతో అనేక మార్పులు తీసుకొచ్చారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలో 5వ ఆర్థిక దేశంగా భారతదేశం ఎదిగింది. వాజ్‌పేయి స్ఫూర్తితో రానున్న మూడు సంవత్సరాల్లో దేశం కోసం పనిచేసే లక్షమంది యువకులను రాజకీయ నాయకులుగా తయారుచేయాలని మోదీజీ పిలుపునిచ్చారు. అటల్ బిహారీ వాజ్ పేయి స్ఫూర్తితో యువతను బిజెపిలోకి తీసుకురావాలి. బడుగు బలహీన వర్గాలకు సేవలందించాలి. దేశంలో మౌలిక వసతులను కల్పించే దిశగా పనిచేయాలి. సేవాభావంతో పనిచేసే వ్యవస్థను మరింత పటిష్టం చేసుకునేలా పనిచేయాలి. ప్రతి పోలింగ్ బూత్ నుంచి ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త కష్టించి పనిచేయాలని కోరుతున్నాను.

5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 26, డిసెంబర్ 2024

# సీఎం గారూ... టెంట్లు పీకేయడం కాదు.. వారి సమస్యకు పరిష్కారం చూపండి

- రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను నిర్బంధించడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్



హైదరాబాద్: ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసుస్టేషన్ తరలించి, నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్తున్న ముఖ్యమంత్రి గారూ... టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపండి. 15 రోజులుగా ఆందోళన చేస్తున్న వారి ఆవేదన అర్థం చేసుకోండి.

అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తామని, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ఉలుకు లేదు, పలుకు లేదు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న విధంగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసారు. ఇప్పుడు రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ నిర్బందాలకు గురిచేస్తున్నారు. ఇది హేయమైన చర్య.

నిర్బంధించిన సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణం విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా రెగ్యులైరైజేషన్ సహా ఇతర హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మాసబ్ ట్యాంక్ పోలీసుల నోటీసు

- 27వ తేదీ పోలీస్‌స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసు



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ కు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు.

పోలీసు విధులకు ఆటంకం కలిగించాడంటూ గతంలో కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి విదితమే. ఆయనతో పాటు వెళ్లిన ఆయన అనుచరులు 20 మందిపై కూడా కేసు నమోదయింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారంటూ పీఎస్ లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన సమయంలో ఆయన సీఐతో వాగ్వాదానికి దిగారు. వేరే పని మీద వెళ్తున్న సీఐ వాహనాన్ని అడ్డుకోవడమే కాకుండా ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో బంజారా హిల్స్ సీఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాసబ్ ట్యాంక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# దేశం రెండు ముక్కలు కావడానికి ప్రధాన కారణం నెహ్రూ

- అంబేద్కర్‌ని నెహ్రూ అడుగడుగునా అవమానించారు
- అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర నెహ్రూది
- మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు (సుపరిపాలన దినోత్సవం) సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సభలో రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్: అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా, వారి సుపరిపాలనను స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏడాది పాటు వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నాం. పార్లమెంట్‌లో ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోతుందని తెలిసినా, నైతిక విలువలతో వాజ్‌పేయి రాజీనామా చేసి తిరిగి ప్రజల మద్దతుతో అధికారంలోకి తీసుకొచ్చారు.

అటల్ జీ రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించారు. అనర్గళంగా ప్రసంగాలు ఇచ్చేవారు. అంధేరా చటేగా సూరజ్ నిక్లేగా కమల్ ఖిలేగా అంటూ దూరదృష్టితో భవిష్యత్తు గురించి నినదించారు. అంధకారం అంతమవుతుంది, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుందని చెప్పారు. తెలంగాణలో రాజకీయాల్లో పూటకో కండువా కప్పుకుంటూ రాజకీయాలు చేస్తున్నారు. ఏ పార్టీ నాయకులు ఏ పార్టీలోకి మారుతారో తెలియని పరిస్థితి. భారతీయ జనతా పార్టీ కేడర్ బేస్డ్, ఐడియలాజికల్ బేస్డ్ పార్టీ అని చాటిచెప్పారు.

పీవీ నేతృత్వంలోని అప్పటి కేంద్ర ప్రభుత్వం LOPగా ఉన్న అటల్ బిహారీ వాజ్ పేయిని ఐక్యరాజ్యసమితి సదస్సుకు భారతదేశం తరపున నేతృత్వం వహించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపించింది. అటల్ బిహారీ వాజ్ పేయి ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో హిందీలో ప్రసంగించి, భారతీయతను చాటి చెప్పారు.

వాజ్‌పేయి నాయకత్వంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనతో గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలతో అనుసంధానం చేశారు.వాజ్ పేయి భారతదేశ రక్షణ విషయంలోనూ దౌత్యనీతితో వ్యవహరించారు. లాహోర్ వరకు బస్సు ప్రయాణం చేసి పాకిస్తాన్‌కు స్నేహహస్తాన్ని అందించారు.

మొదట దేశాన్ని మత ప్రాతిపదికన రెండు ముక్కలు కావడానికి ప్రధాన కారణం నెహ్రూయేననేది రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. నాడు పాకిస్తాన్ దాదాపు 75 వేల కి.మీ మేర భారతదేశాన్ని ఆక్రమించుకుందంటే కాంగ్రెస్ పార్టీయే కారణం. భారత్-చైనా సరిహద్దుకి సంబంధించి స్పష్టమైన రేఖాచిత్రాన్ని కూడా రూపొందించలేకపోయింది. దీంతో భారతదేశం సరిహద్దు ప్రాంతం ఆక్రమణకు గురైంది.

1971లో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సమయంలో భారత్ గెలిచినప్పటికీ.. 93,000 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను బంధీలుగా చేసుకుని, పైచేయి సాధిస్తే.. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎటువంటి షరతులు లేకుండా ఆ సైనికులను విడుదల చేసింది. దేశ భూభాగం పట్ల ఎంత చిత్తశుద్ధి (చెత్తశుద్ధి) ఉందో తెలుసుకోవాలి.

నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత సైనికులు పాకిస్తాన్‌లో సర్జికల్స్ స్ట్రయిక్స్ చేస్తే.. రుజువులు ఏవంటూ కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. వాజ్ పేయి సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ ఫలాలు అందాలని సుపరిపాలన అందించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం వాజ్ పేయి ఔన్నత్యాన్ని, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఔన్నత్యాన్ని జీర్ణించుకోలేక కులాలు, మతాలు, భాష పేరుతో రాజకీయాలు చేస్తోంది.

అంబేద్కర్ ని నెహ్రూ అడుగడుగునా అవమానించారు. అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర నెహ్రూది. అంబేద్కర్ పట్ల అపారమైన గౌరవంతో మోదీ ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది.

నరేంద్ర మోదీ ప్రభుత్వం పార్లమెంటు సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి గౌరవమిచ్చింది. కాంగ్రెస్ హీన చరిత్ర బయటపడుతుండటంతో ,దేశంలో తుడుచుకుపోయిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో మిణుమిణుకుమంటున్నది. రాబోయే రోజుల్లోనూ రేవంత్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారు. భారతదేశం వికసిత్ భారత్ గా రూపుదిద్దుకోవాలంటే దేశ రాజకీయాల్లో లక్ష మంది యువకులు రాజకీయాల్లోకి రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో వాజ్ పేయి కన్న కలలు సాకారమవుతున్నాయి. భారతదేశం దివ్యంగా, భవ్యంగా వెలుగొందుతున్నది. అటల్‌జీ శతజయంతి ఉత్స వాల సందర్భంగా ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతున్నా.

# సంఘ్ నా ఆత్మ.. అటల్ బిహారి వాజ్‌పేయి

నాకు ఆరెస్సెస్ తొలిసారిగా 1939లో గ్వాలియర్ లో ఆర్య సమాజ్ యువ విభాగమైన ఆర్య కుమార సభ ద్వారా పరిచయమైంది. అప్పట్లో గ్వాలియర్ ఇంకా ఏ రాష్ట్రంలోనూ భాగం కాని సంస్థానం. నేను పటిష్టమైన సనాతన సంప్రదాయ కుటుంబానికి చెందినవాడిని. కానీ నేను ఆర్య కుమార సభ సత్సంగ్ కి వారం వారం హాజరయ్యేవాడిని. ఒకసారి ఆర్య కుమార సభలో సీనియర్ కార్యకర్త, గొప్ప చింతకుడు, మంచి కార్యనిర్వాహకుడు అయినా శ్రీ భూదేవ్ శాస్త్రి మమ్మల్ని 'సాయంత్రాలు మీరు ఏం చేస్తుంటారు?' అని అడిగారు.

ఆర్య కుమార సభ ప్రతి ఆదివారం ఉదయం సమావేశమయ్యేది కనుక మేము 'ఏమీ చెయ్యము అని జవాబిచ్చాము. అప్పుడు ఆయన మేము శాఖకి వెళ్లాలని సూచించారు. అలా నేను గ్వాలియర్లో శాఖకి వెళ్లడం ప్రారంభించాను. అది ఆరెస్సెస్ తో నా మొదటి అనుబంధం. ఆ సమయంలో గ్వాలియర్ శాఖ అప్పుడే ప్రారంభమయింది. శాఖలో కేవలం మహారాష్ట్ర బాలురు ఉండేవారు. సహజంగానే స్వయంసేవకులందరూ మరాఠీలో మాత్రమే మాట్లాడేవారు. నేను శాఖకి క్రమం తప్పకుండా వెళ్ళేవాడిని. అక్కడ ఆడే



ఆటలు, వారంలో ఒకసారి జరిగే బౌద్ధిక్ లు (మేధోమథనాలు) నాకు బాగా నచ్చేవి.

నాగపూర్ నుంచి శ్రీ నారాయణరావు తార్తే అనే ప్రచారక్ శాఖ ప్రారంభించేందుకు వచ్చారు. ఆయన చాలా అద్భుతమైన మనిషి. ఎంతో సాదాసీదాగా ఉండే గొప్ప మేధావి, మంచి నిర్వాహకుడు. నేను ఈనాడు ఎటువంటి వ్యక్తినో అది కేవలం శ్రీ తార్తేగారి ప్రభావమే. ఆ తర్వాత నేను దీనదయాళ్ ఉపాధ్యాయ, భావురావు దేవరస్ నుంచి స్ఫూర్తి పొందాను. గ్వాలియర్ అప్పట్లో భావురావుజీ అధీనంలో లేదు.

అయితే ఆయన అప్పటి బౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ బాలాసాహెబ్ ఆప్టేతో కలిసి ఒకసారి గ్వాలియర్ కి వచ్చారు. ఆప్టేజీ ఎంతో సున్నితమైన మనిషి. మేము ఆయన పట్ల త్వరగానే ఆకర్షితులయ్యాం. నేను ఆయనతో కొన్ని నిముషాలపాటు మాత్రమే మాట్లాడాను. అయితే, అదే సంవత్సరం (1940) మొదటి ఏడాదిఆఫీసర్స్ ట్రైనింగ్ కాంప్ (OTC) చూసేందుకు వెళ్ళినప్పుడు, ఆయనతో సన్నిహిత పరిచయం ఏర్పడింది. నేను అక్కడకి వెళ్ళింది శిక్షణకు కాదు, కేవలం ముగింపు కార్యక్రమానికి హాజరయ్యేందుకు. అక్కడకి డాక్టర్ హెడ్గేవార్ కూడా కొంచెం సమయంపాటు వచ్చారు. ఆయనను నేను మొదటిసారి అక్కడే చూశాను. డాక్టర్ జీ అస్వస్థులుగా ఉన్నప్పుడు నేను ఆయనని చూడడానికి వెళ్లాను.

1941లో నేను హై స్కూల్లో ఉన్నప్పుడు నా మొదటి సంవత్సరం OTC చేశాను. ఇంటర్మీడియట్ తరగతిలో ఉండగా, 1942లో, నేను నా రెండో ఏడాది OTC చేసి, 1944లో నా బీఏ చేస్తున్నప్పుడు మూడో ఏడాది శిక్షణ పూర్తిచేశాను.

నేను 'హిందూ తన్-మన్ హిందూ జీవని' రాసినప్పుడు పదో తరగతి విద్యార్థిని. గ్వాలియర్లో నా బీఏ పూర్తి చేసిన తర్వాత నేను, గ్వాలియర్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ లేదు కనుక కాన్పూర్‌లోని DAV కళాశాలలో ఎమ్.ఏ చదివాను. అప్పుడు నాకు రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్ షిప్ కూడా లభించింది. దేశ విభజన కారణంగా నేను నా న్యాయవిద్యాభ్యాసం పూర్తి చేయలేకపోయాను.

ఇంక 1947లో, చదువు విడిచిపెట్టి ఆరెస్సెస్‌లో పూర్తి స్థాయి కార్యకర్తగా పనిచేయాలని నిర్ణయించుకున్నా. 1947 వరకు నేను శాఖ స్థాయిలో ఆరెస్సెస్ పని చేస్తూ, నా చదువు కొనసాగించాను. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నేను 1942లో జైలుకు కూడా వెళ్లాను. అప్పుడు ఇంటర్మీడియట్ పరీక్షా కోసం చదువుకుంటున్న రోజులు. ఆగ్రా జిల్లాలోని నా స్వగ్రామం భటేశ్వర్ నుంచి నన్ను అరెస్ట్ చేశారు. అప్పుడు నా వయసు 16. మా నాన్నగారికి ఆరెస్సెస్‌తో సంబంధం లేదు కానీ, మా అన్నయ్యకి ఉండేది. ఆయన శాఖకు వెళ్లేవారు. ఒకసారి శీతాకాలం క్యాంపుకి వెళ్లి ఆయన ఒక సమస్య సృష్టించారు. “నేను ఇతర స్వయంసేవకులతో కలిసి భోజనం చేయలేను. నా ఆహారం నేనే వండుకుంటాను,” అన్నారు ఆయన. ఆ సమస్యని ఆరెస్సెస్ ఎంత చక్కగా పరిష్కరించిందో చూడండి. క్యాంపు 'సర్వాధికారి'(సూపరింటెండెంట్) సరే అని చెప్పి, ఆయన వంటకి కావాల్సినవి అన్నీ ఇప్పించారు.

మా అన్నయ్య స్నానం చేసి, జంధ్యం సరి చేసుకోవడం మొదలైన పనులన్నీ చేసి, వంట మొదలుపెట్టారు. మొదటిరోజు తన ఆహారం తనే వండుకున్నారు. కానీ, రెండో రోజు ఇంక ఆయన వల్ల కాలేదు. భోజనం కోసం మిగిలిన స్వయం సేవకులందరితో కలిసి లైన్లో నిలబడ్డారు. కేవలం 44 గంటల సమయంలో మా అన్నయ్య అలా మారిపోయారు.

ఆరెస్సెస్ వ్యక్తులనే కాదు. సామూహిక ఆలోచనా ధోరణిని మారుస్తుంది. అదీ ఆరెస్సెస్ సంస్కృతిలో అందం. మన ఆధ్యాత్మిక సంప్రదాయాల్లో ఒక వ్యక్తి అత్యున్నత స్థాయి సాధించవచ్చు. సరైన 'సాధన' చేస్తే, ఆత్మసాక్షాత్కారం కూడా సాధ్యం. నిర్వాణం కూడా సాధించవచ్చు. కానీ సమాజం సంగతి ఏమిటి? సాధారణంగా ఎవరూ సమాజం పట్ల తమ బాధ్యత గురించి ఆలోచించారు. మొదటిసారిగా ఆరెస్సెస్ ఈ విషయం ఆలోచించి, వ్యక్తులను మారిస్తే, సమాజం మారుతుందని నిశ్చ యించింది. క్యాంపులో సర్వాధికారి మా అన్నయ్యని కోప్పడి ఉంటే, వంట చేసుకోనివ్వకుండా ఉంటే, ఆయన ఆధ్యాత్మిక పెరుగుదల కుంటుపడేది. కానీ ఆరెస్సెస్‌లో ఆయన 44 గంటల్లో మారిపోయారు. ఇదీ ఆరెస్సెస్ అనుసరించే 'రహస్య పద్ధతి'. ఇలాగే సమాజం మారుతుంది. నిజమే, ఇది సుదీర్ఘ ప్రక్రియ. కానీ అది జరగాల్సిందే. అడ్డదారులు వేరే లేవు.

ఆరెస్సెస్‌లో అస్పృశ్యత లేదని గాంధీజీ ప్రశంసించారు. ఆరెస్సెస్ మాత్రమే సమాజాన్ని ఏకం చేస్తుంది. మిగిలిన సంస్థలన్నీ ' వేరే గుర్తింపు ', విభిన్న 'అభిరుచులూ ', ' ప్రత్యేక హోదా' అంటూ సమాజాన్ని విభజిస్తాయి. అస్పృశ్యులనే వాళ్లకి మళ్లీమళ్లీ వాళ్ళ 'వేరుతనం' గురించి గుర్తు చేస్తూ అస్పృశ్యతను ప్రోత్సహిస్తాయి. “మిమ్మల్ని అవమానిస్తున్నారు. మీకు సమాజంలో స్థానం లేదు.” అంటూ గోలచేస్తాయి.

ఆరెస్సెస్ ముందు రెండు లక్ష్యాలు ఉన్నాయి. ఒకటి, పటిష్టమైన హిందూ సమాజం నిర్మించడంబీ కులం, ఇతర కృత్రిమ విభేదాలకు అతీతంగా, సమగ్రతతో కూడిన సమాజం నిర్మించడం. కొన్ని భేదాలు ఉంటాయి కానీ మంచిదే. వైవిధ్యంలో ఆకర్షణ ఉంది. ఉదాహరణకి, మనకి భాషల్లో తేడాలు ఉన్నాయి. ఈ వైవిధ్యాన్ని నాశనం చేయాలనీ మనం అనుకోవడం లేదు. రెండోది, హిందూయేతరులు – అంటే ముస్లింలు, క్రైస్తవుల వంటివారిని ప్రధాన జన జీవన స్రవంతిలో కలపడం. తాము విశ్వసించే మతాన్ని వారు అనుసరించవచ్చు.

అందులో ఎవరికీ అభ్యంతరం ఉండడానికి వీల్లేదు. మనం చెట్లు, జంతువులూ, రాళ్లు.. ఇంకెన్నింటినో పూజిస్తాం. మనకి దేవుడిని కొలిచేందుకు వందలాది మార్గాలు ఉన్నాయి. వారు తమకి నచ్చిన ఏ ప్రదేశానికైనా వెళ్ళచ్చు. కానీ ఈ దేశాన్ని



వారు మాతృభూమిగా చూడాలి. వారికి ఈ భూమి పట్ల దేశ భక్తి ఉండాలి. అయితే, ప్రపంచాన్ని 'దారుల్ హరాబ్' 'దారుల్ ఇస్లాం' అని విభజించే ఇస్లాం పద్ధతి అడ్డొస్తుంది.

ముస్లింలు అల్పసంఖ్యాకవర్గంగా ఉన్న దేశంలో బతకడం, అభివృద్ధి చెందడం అనే కళని ఇస్లాం ఇంకా నేర్చుకోవాల్సి ఉంది. భారతదేశం మొత్తాన్ని వారు ఇస్లాం మతంలోకి మార్చలేరు. వాళ్ళు కూడా ఇక్కడ బతకాలి కదా? అందుకని ఈ వాస్తవాన్ని వాళ్ళు గ్రహించాలి. ఇప్పుడు ముస్లిం దేశాల్లో ఇది ఎంతో ఆందోళన, ఆలోచన కలిగించే విషయమైంది. ఎందుకంటే, ఖురాన్ వారికి ఈ విషయంలో ఎలాంటి మార్గదర్శనం చేయదు. కాఫిర్లు, నాస్తికులను చంపేయాలి, లేదా వారిని ఇస్లాం మతంలోకి మార్చాలి అని మాత్రమే ఖురాన్ చెప్తుంది. కానీ అన్ని చోట్ల, అన్ని సార్లు వాళ్ళు ఆ పని చేయలేరు. అల్పసంఖ్యాక వర్గంగా ఉన్న చోట వారు ఆ పని ఎలా చేస్తారు? చేయడానికి ప్రయత్నిస్తే, పెద్ద ఘర్షణ తలెత్తుతుంది, అల్పసంఖ్యాక వర్గాలవారే ఈ ఘర్షణలో ప్రాణాలు కోల్పోతారు. ఈ పరిస్థితిని మార్చవలసింది ముస్లిములే. మనం వారి కోసం ఈ మార్పు తీసుకునిరాలేం.

కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమస్యను సరిగ్గా అర్థం చేసుకుంది. అందుకే తమ బుజ్జగింపు విధానాన్ని అలాగే కొనసాగిస్తుంది. కానీ దీని పర్యవసానం ఏమిటి? ఈ దేశంలో ముస్లింలతో మనం మూడు విధాలుగా వ్యవహరించవచ్చు. ఒకటి 'తిరస్కార్' – అంటే వారంతట వారు మారకపోతే, వారిని వదిలిపెట్టేసి, సహపౌరులుగా గుర్తించకపోవడం. రెండోది 'పురస్కార్'–వారిని అనువుగా ప్రవర్తించేలా బుజ్జగించడం, లంచం ఇవ్వడం – ఇది కాంగ్రెస్, అలాంటి ఇతర పార్టీలు చేస్తున్న పని. మూడో పద్ధతి ' పరిష్కార్ ' – అంటే వారిని మార్చడం, వారికి సంస్కారాలను, పద్ధతులని నేర్పించి వారిని జనజీవన స్రవంతిలో చేర్చడం.

వారి సరైన పద్ధతులు నేర్పడం ద్వారా వారిని మారుస్తామని చెప్పడం. వారి మతాన్ని మార్చము. వారి మతం వారు అనుసరించవచ్చు. మక్కా ముస్లింలకు పవిత్రం కావచ్చు కానీ భారత్ వారికి అత్యంత పవిత్రం కావాలి. మసీదుకి వెళ్లి నమాజ్ చేయవచ్చు, రోజా ఉపవాస దీక్ష చేయవచ్చు, మాకు సమస్య లేదు. కానీ మీరు మక్కా, ఇస్లాం మతం లేదా భారత్‌ని ఎంచుకోవాలి అంటే మాత్రం మీరు భారత్ నే ఎంచుకోవాలి. ముస్లింలు అందరికీ 'మేము ఈ దేశం కోసం జీవిస్తాం, ఈ దేశం కోసం మరణిస్తాం' అనే భావన ఉండాలి.

నేను పదో తరగతిలో ఉండగా “హిందూ తన్-మన్ హిందూ జీవన్' రాశాను. అందులో నేను 'ఎవరన్నా చెప్పండి, కాబుల్ కి వెళ్లి ఎన్ని మసీదులు ముక్కలు చేశారో' అని రాశాను. ఇప్పటికీ నేను అదే మాటకి కట్టుబడి ఉన్నాను. కానీ మనం (హిందువులం) అయోధ్యలో కట్టడాన్ని కూల్చివేశాం. నిజానికి అది ముస్లిం వోట్ బ్యాంకుకి ఒక ప్రతిస్పందన. ఈ సమస్యను చర్చల ద్వారా, చట్టం ద్వారా పరిష్కరించుకోవాలని మనం భావించాం. అయితే చెడు పనులకి బహుమతి ఏమి ఉండదు. కానీ మనం చెడును పరిష్కారం ద్వారా మారుస్తాం. ఇప్పుడు ఆరెస్సెస్ ప్రాథమిక కార్యమైన హిందూ సమాజ పునరుద్ధరణ జరిగిందని నేను భావిస్తున్నాను. అంతకు ముందు హిందువులు దాడులకు లొంగిపోయేవారు. ఇప్పుడు కాదు. హిందూ సమాజంలో మార్పు స్వాగతించదగింది. కొత్తగా మన గుర్తింపును స్వీయప్రకటన చేసే అవకాశంతో ఎంతో మార్పు వచ్చి ఉంటుంది.

ఇది స్వీయ రక్షణకు సంబంధించిన విషయం. హిందూ సమాజం విస్తరించకపోతే, మన మనుగడ సంక్షోభంలో పడవచ్చు. మనని మనం విస్తరించుకోవాలి. ఇతరులను కూడా మనతో తీసుకుని వెళ్ళాలి. ఇప్పుడు యాదవులు, 'హరిజనులు' అని పిలిచే వాళ్ళు కూడా మనతో వస్తారు. మనం అందరం హిందువులుగా జీవించాలి. ఒకసారి ఒక యాదవ నాయకుడు నా వద్దకి వచ్చి ఇలా అన్నాడు “యాదవులందరినీ తప్పు పట్టకండి. యాదవులందరు ములాయం సింగ్ తోనూ, లాలూ ప్రసాద్ తోనూ లేరు. సంస్కారవంతుడైన, ఒక సంస్కృతి కల యాదవుడు వారిని ఇష్టపడడు. రాజ్‌పుట్, కూర్మి, గుజ్జర్ ముస్లింలు ఉంటారు కానీ మీకు ఎక్కడా యాదవ ముస్లిం కనిపించడు. యాదవులు ఏనాడు ఇస్లాంని ఆమోదించలేదు. ఈ 'యాదవ-ముస్లిం' మైత్రి – ముస్లిం-యాదవ కార్డు – ఓట్ల కోసం చేసే ఒక డొల్ల నినాదం మాత్రమే' అన్నాడు అతను.

ఆరెస్సెస్ తో సుదీర్ఘ అనుబంధానికి కారణం నాకు సంఘ్ అంటే చాలా ఇష్టం. సంఘ్ భావజాలం నాకు ఇష్టం. అన్నింటికంటే మించి నాకు ఆరెస్సెస్ లో మాత్రమే కనిపించే ఒక వైఖరి ప్రజల పట్ల ఆరెస్సెస్ వైఖరి, ఒకరి పట్ల ఒకరికి ఉన్న వైఖరి ఇష్టం. నేను లక్నోలో ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటన నాకు గుర్తొస్తోంది. సామ్యవాద ఉద్యమం అప్పుడు తారాస్థాయిలో ఉంది. హఠాత్తుగా, ఒక సీనియర్ సామ్యవాద ఉద్యమకర్త అస్వస్థత పాలయ్యారు. ఆయన ఒక్కరే ఇంట్లో పడి ఉన్నారు, ఎవరూ ఆయనను పలకరించేందుకు వెళ్ళలేదు. ఆచార్య నరేంద్రదేవ్‌కి ఈ విషయం తెలిసింది. ఆయన వెంటనే వారి ఇంటికి వెళ్లారు. “ఇదేం సోషలిస్ట్ పార్టీ? ఎవరూ నిన్ను చూడడానికే రాలేదు. ఇలాంటిది ఆరెస్సెస్‌లో ఎప్పటికీ జరగదు. స్వయంసేవకులెవరైనా ఒక్కరోజు శాఖకి రాకపోయినా, అదే రోజు అతని మిత్రులు అతని ఇంటికి వెళ్లి, కులాసాగా ఉన్నదీ లేనిది కనుక్కుంటారు,” అన్నారు ఆచార్య నరేంద్ర దేవ్.

ఎమర్జెన్సీ సమయంలో నేను జబ్బుగా ఉన్నప్పుడు, నా కుటుంబ సభ్యులు నన్ను చూడడానికి రాలేదు. వస్తే అరెస్ట్ అవుతామని వారు భయపడ్డారు. ఆరెస్సెస్ కార్యకర్తలే నాకు సహాయపడ్డారు. చూశారా, ఆరెస్సెస్‌లో ఎంత సజీవ అనుబంధం, సౌభ్రాతృత్వం ఉందో ! నిజానికి, సంఘ్ మన కుటుంబం. మనమందరం ఒకటి.

ఆరంభంలో, తగు సంఖ్యలో కార్యకర్తలు లేక, సమాజంలో అన్ని వర్గాలతో మనం పని చేయలేకపోయాము. “మానవ వనరుల సృష్టి' ఆరెస్సెస్ ప్రథమ లక్ష్యం. ఇప్పుడు మనకి ఎక్కువ మంది కార్యకర్తలు ఉన్నారు కనుక, అన్ని రంగాల్లో, సమాజంలో అన్ని వర్గాల వారికోసం పని చేయగలుగుతున్నాం. అన్ని రంగాల్లో మార్పులు వస్తున్నాయి. అయినా మానవ వనరుల కల్పన ఆగకూడదు, అది కొనసాగాలి. తప్పనిసరిగా కొనసాగాలి. ఆరెస్సెస్ ఉద్యమం అంటే అదే.

- ఎస్సార్

6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 26, డిసెంబర్ 2024



# రాజకీయాలకు విలువలు అద్దిన రాజనీతిజ్ఞుడు వాజపేయి

● బీజేపీ నేత జూపూడి రంగరాజు

గుంటూరు, మహానాడు: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకుడు నేరెళ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, సీనియర్ నాయకుడు వనమా పూర్ణచంద్రరావు విచ్చేశారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ రాజకీయాలకు విలువలు అద్దిన రాజనీతిజ్ఞుడిగా, సంస్కరణలే అజెండాగా వాజపేయి దేశాన్ని ముందుకు నడిపారని తెలిపారు. ఆయన తీరు జన హృదయాల్లో ఎప్పటికీ చిరస్మరణీయం నిలిచిపోతుందని, ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. నరేంద్రమోదీ ప్రభుత్వం 2014లో వాజ్‌పేయి జన్మదినమైన డిసెంబర్ 25ని సుపరిపాలన దినంగా గుర్తించాలని ప్రకటించింది. అటల్ జీ స్ఫూర్తితో, ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ దేశప్రగతి కోసం నిరంతరం తపించిన వ్యక్తి వాజ్ పేయి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శనక్కాయల అరుణ, ఈదర శ్రీనివాసరెడ్డి, దారా సాంబయ్య, జిల్లా సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర పబ్లిసిటీ, లీటరెచర్ సెల్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతి రావు, వైవీ సుబ్బారావు, మీడియా సెల్ కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగ అభివృద్ధికి ప్రణాళిక

● 'సహకారంతో-సంవృద్ధి' కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు



తాడేపల్లి, మహానాడు: రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశు సంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 10,212 నూతన బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, మత్స్యకార సహకార సంఘాలను 2023 నుండి రిజిస్టర్ అయ్యి ఉన్నాయని చెప్పారు. తాడేపల్లి పంచాయతీరాజ్ కార్యాలయంలో బుధవారం జరిగిన "సహకారం-తో-సంవృద్ధి కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. కేంద్ర సహకార శాఖ మంత్రి ఢిల్లీలో అధ్యక్షత వహించిన దేశవ్యాప్త కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో తాడేపల్లిలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి సహకార వ్యవస్థతో బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 932 మహిళా డెయిరీ సహకార సంఘాలు నడుస్తున్నాయని, వీటి ద్వారా రోజుకు ప్రస్తుతం 1,60,000 లీటర్ల పాలు సేకరించి డెయిరి ఏజెన్సీలకు సరఫరా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా 45,000 కుటుంబాలకు లబ్ధి చేకురుతోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి, సహకార వ్యవస్థ ద్వారా కొత్తగా ఏర్పడిన సొసైటీలకు మద్దతుగా లాభదాయకమైన ధరను పొందడానికి పాల పరీక్ష యంత్రాలు, శీతలీకరణ సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు. అదే విధంగా సొసైటీల సభ్యులను సహకార సూత్రాలు, ఆచరణీయ మార్గాల్లో పాల వ్యాపారం నిర్వహణపై శిక్షణ, సామర్థ్య పెంపుదల దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పశుగ్రాసం పెంపకం దారులు, పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు రాష్ట్రంలో ఫాదర్ ప్లస్ ఎఫ్‌పీవోలు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

సహకార సంఘాలకు నగదు ఉపసంహరణ పరిమితిని సంవత్సరానికి 1 కోటి నుండి ?3 కోట్లకు పెంచామని, దేశ వ్యాప్తంగా పాల సేకరణలో నాలుగో స్థానంలో ఉన్న ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పాడి రైతులకు, పాల సంఘా లకు, మత్స్యకార సంఘాలకు ప్రశంసా పత్రాలను మంత్రి అచ్చె న్నాయుడు అందచేశారు. మత్స్య పరిశ్రమలో 2,400 ప్రాథమిక సహకార సంఘాలు మూడు లక్షల మందికి చేదోడుగా నిలిచాయని, ఈ సంఘ సభ్యులకు బోట్లు, వలలు, చేప పిల్లలు పంపిణీ చేస్తూ వారి ఆర్థిక వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సహకార సంఘాలకు మేలు చేకూర్చే చర్యలు చేపట్టిందని, సహకార సంఘాలకు ఆదాయ పన్ను ను 30% నుండి 15% కు కుదించడం ద్వారా అధిక లాభాల బాటలో పయనించేందుకు మార్గంసుగమం అయిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్. నాయక్, డైరెక్టర్ దామోదర నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఆప్కాబ్ సీజీఎమ్ వెంకటరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీసీల పట్ల రంగుల రెడ్డిలా కాదు..
# చంద్రబాబు బీసీల పక్షపాతి

● బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత



మంగళగిరి, మహానాడు: బీసీల ఫెడరేషన్ లు ఏర్పాటు చేసిన ఘనత అన్న నందమూరి తారక రామారావుది. ఆయన పార్టీ పెట్టి బీసీలకు పెద్దపీట వేశారు. బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు పెద్దపీట వేశారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

జగన్ అధికారంలోకి రాక ముందు నా బీసీలు, నా బీసీలు అని గొంతు చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చారు. జగన్ వస్తే జాబ్ వస్తుందని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత యువతను మోసం చేశారు. జగన్ తన హయాంలో నా బీసీలు అని చెబుతూ హాస్టళ్లలో కనీస నిర్వహణ కోసం నిధులు ఇవ్వలేదు. చంద్రబాబు బీసీలను అక్కున చేర్చుకున్నారు. నా బీసీలు అని చెప్పిన వైసీపీ హాస్టల్ విద్యార్థులకు మినిమం మెయింటెనెన్స్ కూడా ఇవ్వలేదు. జగన్ ది అసమర్థ పాలన అయితే.. చంద్రబాబుది కార్యాచరణ పాలన అని తెలిపారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. జగన్ కార్పొరేషన్ లు ఏర్పాటు చేశారు గానీ ఆ కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. మేం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ లకు నిధులు, విధులు కేటాయించాం.

ప్రతి ఒక్కరిని వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీడ్ యాప్ ద్వారా పది వేల మందికి ఉపాధి చూపించబోతున్నాం. పౌల్ట్రీ, సీఫారమ్స్, మెడికల్ స్టోర్స్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ లలో యువతకు ట్రైనింగ్ ఇచ్చి వారు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే చేసే విధంగా ప్రణాళిక రచించాం. దీంతో పది వేల మందికి లబ్ది చేకూరనుంది. ఈ కార్యక్రమం జనవరి నుంచి మొదలుకానుంది. సీప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తో ఈ విషయాలను చర్చించాం.

సెంచీరియన్ యూనవర్శిటీవారి వద్ద నుండి సూచనలు, సలహాలు తీసుకున్నాం. స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్‌పై కూడా చర్చించాం. ఇదొక మంచి ప్రభుత్వం అనడానికి మేం చేసిన మంచి పనులే నిదర్శనం. ఎన్డీయే చెప్పిన మాట నిలబెట్టుకుంది. మెగా డిఎస్సీపై తొలి సంతకం చేస్తామన్నాం, చేశాం. ఉచిత ఇసుక అన్నాం ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నాం. ప్రారంభించాం. జగన్ భూ చట్టాన్ని రద్దు చేస్తామన్నాం. చేశాం. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు కేటాయించే 34 శాతాన్ని వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనేదే జగన్ ధ్యేయం. చంద్రబాబు, బీసీ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు పరచే విషయంపై కార్యాచరణ చేపట్టడంపై కూడా చర్చించాం. బీసీలకు 39,700 కోట్లు నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేసింది.

టీడీపీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు విధులు కేటాయించింది. మహాత్మ జ్యోతిరావుపూలే పేరుతో స్కూళ్లు, హాస్టళ్లు పెట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా 107 స్కూళ్లు ఉంటే 105 స్కూళ్లను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తీసుకొచ్చాం. వంద మంది సివిల్ సర్వీస్ కోచింగ్ తీసుకుంటున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్ ప్రిన్యూర్ ను తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం.

వెయ్యి జనరిక్ మెడికల్ షాపులు విడుదల చేస్తున్నాం. పౌల్ట్రీ ఫామ్లు, షీ ఫామ్‌లు ఏర్పాటు చేసి బీసీలను అన్ని విధాల ఆదుకుంటున్నాం.

# చమురు శుద్ధి కర్మాగారంతో ఉపాధి అవకాశాలు

● బీపీసీఎల్ ప్రకటనపై మంత్రి ఆనం హర్షం



అమరావతి, మహానాడు: నెల్లూరు జిల్లా, రామాయపట్నం వద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ 95 వేల కోట్లతో చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం పట్ల దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఈ కర్మాగారం ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు, ప్రత్యక్షంగాను, పరోక్షంగా పెరుగుతాయని, విద్యావంతులకు, సాంకేతిక నైపుణ్యం ఉన్నవారికి అపారమైన అవకాశాలు వస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధికి రెండు పోర్టులు - కృష్ణపట్నం, రామాయపట్నం దోహదం చేస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలలోనే అత్యంత భారీ పెట్టుబడులను, అదీ కూడా నెల్లూరు జిల్లాకు తీసుకురావడం సంతోషకరమైన విషయ మని మంత్రి ఆనం అన్నారు. బీపీసీఎల్ పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహం ఇచ్చిన ముఖమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మంత్రి ఆనం కృతజ్ఞతలు తెలిపారు.

# ఆస్తులను దోచుకునేందుకే జగన్ మళ్ళీ ప్రజల్లోకి..

● మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శ



పాలకొల్లు, మహానాడు: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గుంతల మయమైన రోడ్లతో వేలాదిమంది ప్రమాదాలకు గురై ,వందల సంఖ్యలో ప్రాణాలు పోవడానికి జగన్ కారణం... చంద్రబాబు వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపుతో అన్నిరోడ్లను పునఃనిర్మిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన 25 కోట్ల సిఆర్ ఐఎఫ్ నిధులతో 11 కిలోమీటర్ల పొడవున పాలకొల్లు-మార్టేరు ప్రధాన ఆర్ అండ్ బి రహదారి విస్తరణ, పటిష్ఠ నిర్మాణ పనులను ప్రారంభించి, మాట్లాడారు.

జగన్ అబద్ధాలు అసత్యాలు రాసే సొంత రోత పత్రికా ప్రకటనలకు, వైసీపీ సోషల్ సైకోల నియామకానికి వందల కోట్లు అక్రమంగా దోచిపెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. జగన్ అయిదేళ్ళలో చేసిన పాపాలు, తప్పులను పశ్చాతాపంతో ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలి. జగన్ తన ఆస్తులను దాచుకునేందుకు, ప్రజల ఆస్తులను దోచుకునేందుకే వచ్చే జనవరి నుంచి ప్రజల్లోకి వస్తానని చెబుతున్నారు. జగన్ రాక్షస పాలనకు అన్ని వర్గాల ప్రజలు చరమగీతం పాడి 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదు.

# జనవరి 10, 11, 12 తేదీలకు 1.20 లక్షల సర్వదర్శనం టోకెన్లు

● జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటలకు జారీ.
● మూడు రోజుల తర్వాత ఏరోజుకారోజు ముందు రోజు జారీ
● టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదు
● టీటీడీ ఈవో శ్యామలరావు



తిరుపతి, మహానాడు: తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో శ్యామలరావు వెల్లడించారు.

జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి తొమ్మిదో తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు.

తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, మునిసిపల్ గ్రౌండ్, శ్రీనివాసం, విష్ణు నివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎం.ఆర్. పల్లి స్కూల్ లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని ఎనిమిది కేంద్రాల్లో 87 కౌంటర్లు, తిరుమలలో నాలుగు కౌంటర్లు కలుపుకొని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు.

కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు మంచినీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని కోరారు.

తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో గౌతమి, కలెక్టర్ ఎస్.వెంకటే శ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్ లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్య నారాయణ, ఎస్.ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్ ఫోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## పదవులనే త్యాగం చేసిన
# మహోన్నతుడు వాజపేయి

● ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ: మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి అధికారం కోసం ఏనాడు అవకాశవాద రాజకీయాలు చేయలేదని, రాజకీయ ప్రతికూల పరిస్థితిల్లో కూడా నైతికతకి కట్టుబడి పదవులనే త్యాగం చేసిన మహోన్నతుడని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆయన సేవలను కొనియాడారు. వాజపేయి శత జయంతి సందర్భంగా బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్ హౌస్) సెంట్రల్ హాల్ లో వాజపేయి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత దేశ రాజకీయాల్లో వాజపేయి చెరిగిపోని ముద్ర వేశారన్నారు. ఎంతటి సంక్లిష్టమైన విషయాన్ని అయినా సరళ భాషలో చెప్పటం ఆయన శైలి అన్నారు. నేటితరం రాజకీయ నాయకులకి వాజపేయి ఆశయాలు, జీవితాచరణ స్ఫూర్తిదాయకమే కాదు ఆదర్శనీయమని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 26, డిసెంబర్ 2024

# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఏపీ క్రీడాకారుల ప్రతిభ

**- అభినందనలు తెలిపిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**




**విజయవాడ, మహానాడు:** జమ్మూలో ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్-జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. రెండో స్థానంలో బాలికల జట్టు, మూడో స్థానంలో బాలుర జట్టు విజయం సాధించడం పట్ల శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలిపారు.

జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర ఖ్యాతిని పెంచడం సంతోషదాయకమని హర్షించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి, శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.



## యేసు క్రీస్తు జీవితం, బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకం

◆ **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు, మహానాడు:** యేసు క్రీస్తు జీవితం, బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు లాడ్జి సెంటర్ నందుగల నార్త్ ప్యారిష్ చర్చి నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చర్చిలోని పాస్టర్‌లు ఆమెకు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్నీ జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలనీ, వీటిని మనం తప్పక ఆచరించాలని కోరారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా తన నివాసంలో కలిసి, సత్కరించిన ఏపీ రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.



విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ బీజేపీలో చేరారు. ఆడారి ఆనంద్‌కు కండువా కప్పి పార్టీలోకి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆహ్వానించారు. ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమకుమారి కూడా బిజెపిలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, విశాఖ జిల్లా అధ్యక్షులు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు నేపథ్యంలో నగరంలో మరింత వాహన రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్‌లో దీని తగ్గించడానికి పశ్చిమ బైపాస్ ను ఉపయోగించాలని ఆలోచనతో పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు బుధవారం చిన్న అవుటపల్లి నుండి గొల్లపూడి వరకు గల పశ్చిమ బైపాస్ రోడ్డును పరిశీలించారు. పెండింగ్ ఉన్న పశ్చిమ బైపాస్ పనుల విషయమై తెలుసుకున్నారు. పోలీస్ శాఖ తరుపున సహకారం ఉంటుందని, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీ కోరారు.

## భారతావని గర్వించే రాజకీయ శిఖరం వాజపేయ్

◆ **ప్రత్తిపాటి పుల్లారావు**

**నరసరావుపేట, మహానాడు:** స్వతంత్ర భారత చరిత్రలో గొప్ప రాజనీతిజ్ఞుడిగా, భారతావని రక్షణార్ధం దేశానికి అణు కవచం తొడిగిన ధీరుడు, ప్రత్యర్ధులు సైతం మెచ్చే అజాత శత్రువు, దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన దార్శనికుడు, మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజపేయ్ అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అటువంటి మహనీయుని విగ్రహం చిలకలూరిపేట పట్టణంలో ఏర్పాటు చేయడం నియోజకవర్గానికే గర్వ కారణమని పేర్కొన్నారు.

నరసరావుపేట రోడ్డులో ఏర్పాటు చేసిన వాజపేయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, ప్రసం గించారు.

టెలికం రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికి, ప్రజల మధ్య అంతరాలను సాంకేతికంగా తగ్గించడంలో వాజ పేయ్ విజయం సాధించారని తెలిపారు. నాటి కేంద్రప్రభుత్వంలో కీలక భాగస్వామిగా చంద్ర బాబు వ్యవహరించారని, వాజపేయ్‌తో ఆయనది ప్రత్యేక అనుబంధమని చెప్పారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిట్ర వెంకట శివనారాయణ, రొంగల గోపి, కొక్కెర శ్రీనివాస్, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదా శివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమథ్ ఖాన్, కామినేని సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు సీడాప్, బీసీ సంక్షేమశాఖ సరికొత్త ప్రణాళిక

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధిని సాధించేలా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్ మెంట్), బీసీ సంక్షేమ శాఖ సంయుక్తంగా జనవరి నుంచి సరికొత్త నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాయి. గ్రామీణ మహిళలు గార్మెంట్ రంగంలో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేలా ఈ పథకం రూపకల్పన చేశారు.



ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 10వేల మంది గ్రామీణ మహిళలను ఈ పథకంలో భాగస్వాములుగా ఎంపిక చేస్తారు. వారందరికీ 45 రోజులపాటు గార్మెంట్ రంగంలో మెళకువలు నేర్చుకునేలా ఉచితంగా శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు సీడాప్, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో నాణ్యమైన జుకీమెషిన్లు అందజేస్తారు. శిక్షణ పూర్తయిన అనంతరం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఆయా పరిశ్రమలతో అనుసంధానించేందుకు సెంచూరియన్ యూనివర్సిటీ పనిచేయనుంది.

పరిశ్రమల నుంచి ఆర్డర్లు అందిన తర్వాత, మహిళలకు పీసువర్క్ ఆధారంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమల సహకారంతో, మహిళలు గార్మెంట్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు కావాల్సిన అన్ని వనరులు ఈ పథకం ద్వారా అందిస్తారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి బీసీ మంత్రి సవిత, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ విజయ్ కుమార్, సెంచూరియన్ యూనివర్సిటీ నుంచి జేఎం రావు, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ పార్క్ హయత్‌లో జరిగిన అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తనయుడి ఎంగేజ్‌మెంట్ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. చిత్రంలో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కేంద్రమాజీ మంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, మాజీ మంత్రి యనమల, సినీ నటుడు మురళీమోహన్ తదితరులు

మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్బంగా శాతబ్ది ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్ బండ్ అంబెడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా లక్ష్మణ్, నాగేష్, చింతల రామచంద్రారెడ్డి బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వామ్మో.. తిరుమల మెట్లమార్గంలో భారీ కొండ చిలువ

తిరుమల నడక దారిలో 7 ఏడవ మైలు, 2500 మెట్టు వద్ద కొండచిలువను గుర్తించిన భక్తులు.. వెంటనే టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఇక పాములను పట్టడంలో ఎక్స్పర్ట్ అయిన భాస్కర్ నాయుడు అక్కడికి చేరుకొని నడక మార్గంలో ఒక షెడ్‌లో మూలన చేరిన భారీ కొండ చిలువను రెస్క్యూ చేశారు.



## వాజపేయి సేవలు అజరామరం

◆ **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు, మహానాడు:** భారతదేశానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయిఅందించిన సేవలు అజరామరం అని, అందుకే ఆయనను భారతరత్నతో గౌరవించుకున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. బుధవారం స్థానిక నాజ్ సెంటర్ లో అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుదారు. భారత దేశ రాజకీయాలలో అరుదైన నాయకుడు అటల్ బిహారి వాజపేయి అని, ఆయనకు ఎవరూ సాటిరారు అని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

## లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలి

**విజయవాడ, మహానాడు:** 63వ డివిజన్ న్యూ రాజీవ్ నగర్‌లో సీయోన్ అసెంబ్లీ చర్చిలో, 62వ డివిజన్ బైబిల్ మిషన్ సకీలా మహిమాలయంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యుడు బొండా ఉమామహేశ్వ రావు పాల్గొని, మాట్లాడారు. ఏసుక్రీస్తుపుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలని, లోక రక్షకుడు, కరుణా మయుడు



అయిన క్రీస్తుబోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శక మన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లబ్బా వైకుంఠం, బత్తుల కొండ, పైడి శ్రీను, కోలా శ్రీను, దివి ఉమా మహేశ్వరరావు, మోతుకూరి కాసిం, కాకొల్లు రవి, తదితరులు పాల్గొన్నారు.



అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో బుధవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 18 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.17.50 లక్షల విలువైన చెక్కులను తెలుగుదేశం పార్టీటీడీపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ లబ్ధిదారులకు స్వయంగా అందచేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 26, డిసెంబర్ 2024

## 'లైలా' స్టైలిష్ ఫస్ట్ లుక్



మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ 'లైలా'లో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్ లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని షైన్ స్క్రీన్స్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. లైలా ఐ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, ఇందులో విశ్వక్సేన్ అద్భుతమైన స్టైలిష్, రిచ్ అవతార్‌లో కనిపించారు. మోడరన్ అవుట్ ఫిట్ లో స్పోర్టింగ్ షేడ్స్, గోల్డ్ యాక్సెసరీస్ ధరించి కూల్ అండ్ కాన్ఫిడెంట్ గా కనిపించారు. అతని పాత్రను, సోను మోడల్‌గా ప్రజెంట్ చేస్తూ, అతను మెడపై పచ్చబొట్టు, చేతులపై "సోను లవర్", సోను కిల్లర్" అని రాసి ఉన్న టాటూలతో కనిపించాడు. అతని బోల్డ్ ఎక్స్ ప్రెషన్స్ పాత్ర కాంప్లెసిటీ మల్టీ-డైమెన్షనల్ నేచర్ ని సూచిస్తాయి. పోస్టర్ చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ఓవర్ అయ్యారు. ఇందులో చాలా వేరియేషన్స్ చూపించబోతున్నారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది.

## అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' స్పెషల్ మాస్ సాంగ్

పాపులర్ యాంకర్- టర్న్- హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' తో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఫస్ట్‌సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ ప్రదీప్ మాచిరాజు, చంద్రిక రవి నటించిన సెకండ్ సింగిల్ టచ్ లో ఉందు సాంగ్ విడుదల చేసారు. లీడ్ పెయిర్ సందడి చేసిన రొమాంటిక్ నెంబర్ లే లే తర్వాత, రెండవ పాట టచ్‌లో ఉందు మాస్ అప్పీల్‌కు పర్ఫెక్ట్ లైవ్లీ, హై-ఎనర్జీ బీట్‌ను అందించింది. చంద్రిక రవి లైవ్లీ , కలర్‌ఫుల్ సెట్టింగ్‌లో ప్రదీప్ మాచిరాజుతో కలిసి డ్యాన్స్ చేస్తూ గ్లామర్‌ను యాడ్ చేసింది.





## తెలుగులో ఉన్ని ముకుందన్ 'మార్కో'

ట్యాలెంటెడ్ హీరో ఉన్ని ముకుందన్ లీడ్ రోల్ లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'మార్కో'. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ హై బడ్జెట్ యాక్షన్ మూవీని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. ఇప్పటికే కేరళలో విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని ఎన్వీఆర్ సినిమా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేస్తోంది. జనవరి 1, 2025 ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులు ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో రక్తపు మరకలతో సీరియస్ గా చూస్తున్న ఉన్ని ముకుందన్ లుక్ టెర్రిఫిక్ గా వుంది. ఈ వైలెంట్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్ కీలక పాత్రలు పోషించారు, కేజీఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ మ్యూజిక్ అందించారు.



## యాక్షన్ ప్యాక్డ్ సూర్య 'రెట్రో'

వెర్సటైల్ స్టార్ సూర్య హైలీ యాంటిసిపేటెడ్ చసూర్య44, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు, ఈ సినిమాకి 'రెట్రో' అనే టైటిల్‌ను చేస్తూ క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేసిన ఎక్సయిటింగ్ టీజర్ ద్వారా టైటిల్ ని రివిల్ చేశారు. సూర్య, సుబ్బరాజ్‌ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న ఈ చిత్రాన్ని సూర్య తన 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై స్వయంగా నిర్మిస్తున్నారు. టైటిల్ టీజర్ రెట్రో వరల్డ్ కి గ్లింప్స్ ని ప్రజెంట్ చేస్తోంది, ఇది ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్ , ఎమోషనల్ డెప్త్‌ను బ్లెండ్ చేసిన గ్యాంగ్‌స్టర్ డ్రామా. టీజర్ సూర్య పాత్రపై కేంద్రీకృతమై ఉంది, పూజా హెగ్డే పాత్రపై అతని ప్రేమ, హింసాత్మక ప్రపంచం నుండి బయటికి వెళ్ళడానికి అతని సంఘర్షణని ప్రజెంట్ చేస్తోంది. కాశీ ఘాట్‌లపై కూర్చున్న సూర్య, పూజల మధ్య పీస్ ఫుల్ మూమెంట్ లో టీజర్ ప్రారంభమైంది.

ఒక పవర్ ఫుల్ సన్నివేశంలో, సూర్య తన హింసాత్మక గతాన్ని విడిచిపెడతానని హామీ ఇస్తాడు, రౌడీయిజం ప్రపంచంలో భాగం కానని ప్రతిజ్ఞ చేస్తాడు.

## "డ్రింకర్ సాయి"కి రెబెల్ స్టార్ విషెస్ సంతోషాన్నిచ్చింది - హీరో ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్,



స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ధర్మ మాట్లాడుతూ - "డ్రింకర్ సాయి" సినిమాను మా ప్రొడ్యూసర్స్ ఎంతో ప్యాషనేట్ గా నిర్మించారు. ఈ సినిమా ప్రొడక్షన్ లో సక్సెస్ రేట్ చాలా తక్కువని తెలిసినా కథను నమ్మి వారు కాంప్రమైజ్ కాకుండా ప్రొడ్యూస్ చేశారు. ఈ సినిమాకు పనిచేసిన టీమ్ అంతా డబ్బు కోసం కాకుండా సినిమాను ఇష్టపడి వర్క్ చేశారు. నేను హీరో అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. హీరోగానే బతుకుతాను, హీరోగానే చచ్చిపోతా. హీరో అయ్యే ప్రయత్నం చేస్తూనే ఉంటా. ఎందుకంటే ఇది నా డ్రీమ్. చిన్న సినిమాల ట్రైలర్, టీజర్ బాగుంటేనే మీరు థియేటర్స్ కు వస్తారని తెలుసు. మేము ఎంత అడిగినా రారు. "డ్రింకర్ సాయి" సినిమా ట్రైలర్, టీజర్ మీకు నచ్చితే తప్పకుండా ఈ నెల 27న థియేటర్స్ కు రండి. మీకు సినిమా నచ్చితే పది మందికి చెప్పండి అన్నారు.

## 'ఓ భామ అయ్యో రామా' చిత్ర గ్లిమ్స్

సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ గోదాల దర్శకత్వంలో సుహాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మనోజ్ తనకు జంటగా నటిస్తున్నారు. ఇక ఈ చిత్ర గ్లింప్స్ వీడియో విషయానికి వస్తే ఈ చిత్రంలోని హీరో హీరోయిన్ ఒక కారులో ఒకరిని ఒకరు టీస్ చేసుకుంటూ సరదాగా ఉన్న సమయంలో కార్ బ్రేకులు పనిచేయక ఆ పరిస్థితి మారిపోయి మరో దిశగా పరిస్థితులు వెళ్తుంటాయి. వి ఆర్ట్స్ బ్యానర్ పై హరీష్ నల్ల నిర్మాతగా గొప్ప నిర్మాణ విలువలతో రానున్న ఈ చిత్రానికి నువ్వు నేను చిత్ర నటి అయిన అనిత హస్సనందిని చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. చిత్రంలో కామెడీ పండించడానికి ప్రభాస్ శ్రీను, ఆలీ నటిస్తుండగా ఇటీవల యానిమల్ సినిమాలో కనిపించను నటుడు బబ్లు పృథ్వీరాజ్ ఈ చిత్రంలో మంచి పాత్ర పోషిస్తున్నారు.



## ఎమోషనల్ థ్రిల్లర్ "డార్క్ నైట్"

పూర్ణ ప్రదాన పాత్రలో పి 19 ట్రాన్సమీడియా స్టూడియోస్ పతాకంపై పట్లోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం "డార్క్ నైట్". ప్రస్తుతం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని డబ్బింగ్ జరుపుకొంటోంది. ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన త్రిగుణ్, నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ : "తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్ గా వచ్చిన 'అవును 1,' అండ్ 'అవును 2' చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాల తోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది. మళ్ళీ ఇన్నాలకు ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు అనుగుణంగా ఎమోషనల్‌గా సాగే థ్రిల్లర్ కథతో "డార్క్ నైట్" చిత్రం నిర్మించబడింది. తమిళ్ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్యా ఈ చిత్రాన్ని ఆద్యంతం అధ్భుతంగా అతీంద్రియ అంశాలతో కూడిన ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విదంగా ఈ చిత్రాన్ని మలిచాడు. నాలుగు ప్రధాన పాత్రల మధ్య సంక్లిష్టంగా అల్లిన భావోద్వేగాలతో ఉత్కంఠభరితమైన కథనాన్ని అందించారు అన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144